రూ.100 కోట్ల దారిమళ్ళింపు
సత్తుపల్లి నియోజకవర్గంలో రహస్య విచారణ
దేశానికే తలవంపులు తెచ్చే దోపిడీ
అందుకే ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కేంద్రం
దోచుకున్న "కోట్లతో" దొర బతుకులు
సైబర్ నేరగాళ్ళ ఆర్థికలావాదేవీలపై ఎస్ఓటి ఆరా
పెద్దఎత్తున ఆస్తులు కూడగట్టినట్లు అనుమానం
ఆశ్రయమిస్తున్న ఆంధ్రా పెద్దలకు హోంశాఖ అక్షింతలు
ఈ ప్రాంత పరువు తీసిన కేటుగాళ్ళు




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 08, డిసెంబర్ 2025 16 పేజీలు


# విదేశీ దోపిడీపై దూకుడు పెంచిన.. ఈడీ




2వ పేజీలో...

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :** సత్తుపల్లి ప్రాంతపు అంతర్జాతీయ సైబర్ బందిపోట్ల కేసు నేపధ్యం హడలెత్తిస్తున్నది. హైద్రాబాద్ హైటెక్ సిటీలో ఈ ప్రవీణ్ ముఠా "రిట్జ్ సొల్యూషన్స్" పేరుతో కాల్ సెంటర్‌ని మొదలెట్టి.,దోపిడీకి శ్రీకారం చుట్టడం, ఈ దొంగలు ప్రధానంగా ఆస్ట్రేలియన్స్ మీద కన్నేసి, అక్కడి బిగ్‌షాట్స్‌ని ఓ పధకం ప్రకారం ఎంపికచేసుకుని, ఇమెయిల్స్ పంపుతూ వారి బ్యాంకు అక్కౌంట్లను హ్యాక్‌చేసి గరిష్ఠంగా రూ.100 కోట్లను ఇండియా అక్కౌంట్లకు అక్రమంగా మళ్లింపజేసిన వ్యవహారం ఇప్పటికే వెలుగులోకి వచ్చిన విషయం విదితమే. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి నివాసి పోట్రు.ప్రవీణ్ ఈ భారీ నేరానికి ప్రధాన సూత్రధారి అనేది ఇప్పటికే బయటపడింది. అలాగే వేంసూరు మండల ప్రధాన కేంద్రంలో ఉండే టి.పవన్‌కుమార్ ని ఎస్ఓటి పోలీస్‌లు ఇప్పటికే అదుపులోకి తీసుకోగా.,ఇక్కడి వారే మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలుస్తున్నది.

ఇదే మండలం లింగపాలెం కు చెందిన మోరంపూడి చెన్నకేశవరావు అనుచరులు కొందరి ఖాతాల్లోకి దోపిడీ సొమ్ము పెద్దఎత్తున పోగుపడినట్లు అనుమానిస్తున్నారు. కల్లూరు మండలం లింగాల లోని ఏపూరి గణేష్ పేరుకూడా ఇందులో ఉండగా ఇప్పటికి దీన్లో ఐదుగుర్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు వారం క్రితమే ప్రధాన పత్రికలు రిపోర్ట్ చేశాయి. కాగా ప్రధాన నిందితుడు పోట్రు ప్రవీణ్ మరొకరు ప్రకాష్ ల కోసం సైబర్‌క్రైం పోలీస్‌లు గాలిస్తున్నారు.

### రంగంలోకి "ఇడి"

అంతర్జాతీయ స్థాయిలో దేశ పరువు నిలువునా తీసి.,రూ.కోట్ల దోచుకున్న వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. అందుకనే నేరుగా "ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్"

2వ పేజీలో...




# ముగ్గురు మంత్రులకు.. అగ్ని పరీక్ష

## పంచాయతీ ఎన్నికల ఫలితాలపైనే మంత్రులకు గ్రేడింగ్

## రాష్ట్ర మొత్తం ఖమ్మం వైపై చూపు

**ఖమ్మం, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలకే పరిమితం కాకుండా, మూడు కీలక నియోజకవర్గాల్లో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పరీక్షగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా మధిరలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల రాజకీయం ఈ ఎన్నికలతో ముడిపడి ఉంది. వారి నాయకత్వం, ప్రజల వద్ద ఉన్న స్థాయి, స్థానిక వర్గ రాజకీయాలు కలిపి ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా మార్చాయి.

గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలపై ముగ్గురు మంత్రులకు ఈసారి అగ్ని పరీక్షగా మారింది. ఏ గ్రామంలోనైనా ఏమాత్రం తేడా వచ్చిన దాని ప్రభావం మంత్రులపై పడనుంది. రాష్ట్ర మంత్రివర్గంలో ఖమ్మం జిల్లాకు అత్యంత కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాలోనే ఉండటంతో వారి పనితీరు ఏ మేరకు ఉంటుందో అనే చర్చ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించింది. సీఎం రేవంత్ రెడ్డి వద్ద చక్రం తిప్పగలిగే మంత్రులు




2వ పేజీలో...

# పంచాయతీల్లో ప్రచార జోరు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**
ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి తేదీని ఖరారు చేయడంతో మొదటి, రెండవ, మూడవ విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు షెడ్యూల్ను ఖరారు చేశారు. ఆ ప్రకారం మూడు విడుతల్లో జరిగే పంచాయతీలకు నామినేషన్లు స్వీకరించారు. ఈ నెల 11వ తేదీన తొలి విడత, 14వ తేదీన రెండో విడత, 17వ తేదీన మూడో విడతలో పోలింగ్ ప్రక్రియ పూర్తికానుంది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్, మధ్యాహ్న నుంచి ఓట్ల లెక్కింపు ఉండడంతో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు అధికారులతో పూర్తి చేస్తున్నారు. ఈ లోపు వివిధ పార్టీల మద్దతుతో పోటీపడుతున్న అభ్యర్థులంతా ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీ అవుతున్నారు పంచాయితీల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నికల ప్రచార ప్రక్రియ కొనసాగుతుండడంతో సందడి వాతావరణం నెలకొంది అభ్యర్థులంతా గల్లి గల్లి తిరుగుతుండడంతో పంచాయతీలు ఎన్నికల రంగును పొనుముకున్నట్లు కనబడుతోంది పనిలో ఉండే అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తూ కరపత్రాలను పంచడం అతికిస్తూ ఉండడంతో గోడలన్నీ కొత్త గా కనబడుతున్నాయి

ఇంటింటి ప్రచారంలో అభ్యర్థులు బిజీబిజీ
ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక ఆఫర్లు
అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం అంటూ విజ్ఞాపనలు
సర్పంచ్ బరిలో పట్టభద్రులు
ఈసారి మాజీలకేనా.? కొత్త వారి కి అవకాశం.?

## విదేశీ దోపిడీపై దూకుడు పెంచిన "ఇడి"

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నతాధికారులే రంగంలోకి దిగారంటే ఈ ఘరానా దొంగల బరితెగింపు ఏ స్థాయిలో ఉందో వేరే చెప్పక్కర్లేదు. ఈ హ్యాకింగ్ ద్వారా గరిష్ఠంగా రూ.100 కోట్ల దోపిడీ జరిగిందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, ప్రస్తుతానికి ఇది ధృవీకరణ కాని ఆరోపణగానే చూడాలి. ఎందుకంటే పెద్ద స్థాయిలో ఆమాటకొస్తే జాతీయస్థాయిలో విచారణ జరుగుతున్నది. ఇందులో ఎన్నో అంశాలను వారు సరిచూసుకోవాల్సి ఉంటుంది. అసలు ఇతరుల బ్యాంకు అకౌంట్లు, అందునా ఎక్కడో విదేశాల్లో ఉన్నవారి ఖాతాలనుంచి డబ్బుని కాజేయడానికి ఉపయోగించిన సాంకేతికపరిజ్ఞానమేమిటి.,దేశీల కరెన్సీకి ఎలా కన్వర్ట్ చేశారు.,చేస్తే ఎంతడబ్బు ఈవిధంగా దోపిడీకి గురయింది., బాధితులు ఎవరు.,అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంటుంది. అందుకు సమయం పడుతుంది. ప్రస్తుత ప్రచారం నిజమేనా లేక రూ.100కోట్లను దాటిపోయారా.,అనేది అప్పుడుగానీ ఇతిమిద్ధంగా చెప్పుకోడానికి అవకాశం ఉండదు. అంతవరకూ కేవలం ప్రచారంగానే ఉంటుంది. ఐతే దోపిడీ జరిగిందనేది మాత్రం యదార్థం. కాకపోతే ఏకంగా ఇడి, అలానే ఎస్‌ఓటి పోలీస్‌లు రంగంలోకి ఎందుకు దిగుతారు. ప్రాథమికంగా నేరం ధృవపడిందనే అంటున్నారు.

### ముద్దాయిల కదలికలపై నిఘా

ముద్దాయిల కదలికలపై అటు ఇడి, ఇటు ఎస్‌ఓటి పోలీస్‌లు నిఘాపెట్టి ఉంచినట్లు సమాచారం. వీళ్ళు ఈ డబ్బుని ఎవరెవరి ఖాతాల్లోకి మళ్ళించారు అనేదానిపై ప్రధానంగా దృష్టి సారించారట. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల లావాదేవీలను కూడా పరిశీలిస్తున్నట్లు ధృవపడని సమాచారం. ఖమ్మం కల్లూరు మధ్యలో ఖరీదైన భూక్రయాలు జరిగాయని అనుమానిస్తున్నారు. అదేవిధంగా ఖమ్మం పట్టణంలో విల్లాల రిజిస్ట్రేషన్ల పైనా ఆరాతీస్తున్నట్లు సమాచారం. గడచిన ఏడాదిగా బ్యాంకులకు పెద్దమొత్తంలో జమ కాబడిన అకౌంట్స్ ఆధారాలు లేని నగదు లావాదేవీల విశ్లేషణకోసం ఆర్‌బిఐ సహకారాన్నీ కోరినట్లు ప్రచారం సాగుతున్నది. ఈ వ్యవహారంపై లోతైన అధ్యయనాలను అందించడం జరుగుతుంది

## ముగ్గురు మంత్రులకు అగ్ని పరీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం జిల్లా నుంచి ఉండటంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రభావం ఆకాశాన్ని తాకే విధంగా ఉత్కంఠకు దారితీస్తున్నాయి.

### మధిరలో భట్టి విక్రమార్కకు ప్రతిష్టాత్మక :

డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన తర్వాత భట్టి విక్రమార్కకు ఇది తొలి పెద్ద ప్రజాభిప్రాయ పరీక్షగా భావిస్తున్నారు. మధిర నియోజకవర్గం ఎన్నేళ్లుగా కాంగ్రెస్‌కు బలమైన కోట. అయితే గ్రామ స్థాయిలో మాత్రం విభేదాలు, వర్గ రాజకీయాలు అప్పుడప్పుడూ భగ్గుమన్నాయి. ఈసారి పంచాయతీ ఎన్నికలు రావడంతో ఆ విభేదాలు తెర మీదకు వస్తున్నాయి. ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్ పార్టీ పనితీరుపై ఇప్పటికే ప్రజల వద్ద తమ భావజాలాన్ని క్షేత్రస్థాయిలో స్థాయిలో తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో ప్రతిపక్ష పార్టీలకుచెందిన నాయకులను హతమార్చడం వంటి ఆరోపణలపై గ్రామపంచాయతీ ఎన్నికల ప్రభావం ఏ మేరకు ఉంటుందో అనే చర్చ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించింది.

భట్టి విక్రమార్క గత కొన్ని సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులు,రోడ్లు, పాఠశాలలు, నీటి సదుపాయాలు, విద్యుత్ సబ్ స్టేషన్లో నిర్మాణాలు, విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి ప్రజలకు చేరాయనే నమ్మకం ఉన్నా, కొన్ని గ్రామాల్లో పరిష్కారానికి నోచని సమస్యలు ఇంకా ఉన్నాయి. వాటిని ప్రతిపక్షాలు ప్రచార ఆయుధంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అవకాశాలు లేకపోలేదు. ఈ పరిస్థితుల్లో భట్టి ప్రతిష్టకు ఈ ఎన్నికలు కీలకంగా మారాయి.

### ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావుకు కఠిన పరీక్ష

ఖమ్మం రాజకీయంగా ఎప్పటినుంచో సంక్లిష్టమైనది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తుండటంతో, ఆయనకు ఈ ఎన్నికలు మరింత ప్రాముఖ్యత కలిగాయి. ఒకే ఒక మండలం రఘునాథ పాలెం మండలంలో గ్రామ ప్రాంతాల్లో ఆయనకు మంచి అనుచర వర్గం ఉన్నప్పటికీ, ఇటీవల కొన్ని గ్రామాల్లో అసంతృప్తి స్వరం తెర చాటున వినిపిస్తున్నట్టు తెలుస్తోంది. తుమ్మల అనుచరులు, యువ నాయకులు, సీనియర్ నేతల మధ్య అభ్యర్థుల నిర్ణయంపై మంత్రికి కొంత ఇబ్బందిగా మారినట్లు తెలుస్తుంది. కొన్ని గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు బలంగా ఉన్నట్లు తెలుస్తుంది. మరి ఫలితాలు ఎలా ఉంటాయో అనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది.ప్రతిపక్షాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నంలో ఉన్నాయి.

### పాలేరులో మంత్రి పొంగులేటి కి కీలకంగా పంచాయతీ ఎన్నికలు:

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో బలమైన ప్రజాదరణ కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారు. అయితే సత్తా నిరూపించుకోవాల్సి న ఎన్నికల సమయం ఆసన్నమైంది.పాలేరు రాజకీయంగా ఉద్రిక్తంగా ఉండే నియోజకవర్గం. ఇక్కడ గ్రామాల్లో అతి సమస్యత్మక వర్గ ప్రభావం ఎక్కువ.పాలేరు ప్రాంతంలో మహిళల ఓటు కీలకం కానున్నా యి. వీరు గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కీలక పాత్ర పోషించనున్నారు. పొంగులేటి చేపట్టిన అభివృద్ధి మంత్రం ఏ మేరకు ప్రభావితం చూపుతాయో ఈ ఎన్నికల్లో తేలనుంది.పొంగులేటి నియోజకవర్గంలో ప్రధాన సమస్య పొంగులేటి కి గతంలో సహకరించిన వారే ఈసారి ఏ మేరకు సహకరిస్తారో అనే అనుమానాలు చర్చినీ అంశంగా మారుతున్నాయి. అభ్యర్థులే నేతల మధ్య రాజీలు కుదరని గ్రామాల్లో పోటీ తీవ్రంగా ఉంది.ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు బలంగా గ్రామాల్లో ఉండటం విశేషం. మాజీ నేతలు కీలకంగా మారనున్నారు. పోటీల్లో ఉన్న అభ్యర్థులు తమ భవితవ్యంపై భారీ అంచనాలతో ఎన్నికల రంగంలోకి దిగుతున్నారు. కమ్యూనిస్టుల ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఈ నియోజకవర్గంలో ఫలితాలపై ప్రజల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది.

### జిల్లా వ్యాప్తంగా

గ్రామాల్లో కొన్ని పనులు ఆలస్యమవడం, సంక్షేమ పథకాల అమలు పూర్తిగా జరగకపోవడం కొంత ఇబ్బందులు తెప్పిస్తూ ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతున్నాయి. యువత ఓటు కీలకంమూడూవర్గాల్లోనూ యువ ఓటర్ల సంఖ్య పెరిగింది. విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, తాగునీరు,రోడ్లు , యూరియా, రైతంగ సమస్యలు, గిట్టుబాటు ధరలు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక,ఇవి ప్రధాన సమస్యలుగా నిలుస్తున్నాయి.

### ప్రతిపక్షాల వ్యూహాత్మక ప్రచారం :

ప్రతిపక్షాలు గ్రామ స్థాయిలో బూత్ బలం పెంచుతూ, ప్రతి గ్రామాన్ని ప్రత్యేక యూనిట్‌గా టార్గెట్ చేస్తున్నాయి. అధికార మంత్రులు ప్రజాదరణ ఉన్నప్పటికీ, ప్రతిపక్షాలు వర్గ విభేదాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం కొనసాగిస్తున్నాయి. ఈ నియోజకవర్గం లో ప్రతిపక్ష పార్టీలకు సాలిడ్ బలమైన ఓటు బ్యాంకింగ్ కలిగి ఉండటం విశేషం.ఈ మూడు నియోజకవర్గాలపై రాష్ట్రం మొత్తం కన్నేసి ఉంచింది. ఈ ఫలితాలు ముగ్గురు మంత్రుల మధ్య అంతర్గతంగా గ్రేడింగ్ ఉండే అవకాశాలు లేకపోలేదు. ఈనెల 11న మొదట విడత , 14 న రెండవ విడత,17 వ తేదీన మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు ఎలా ఉంటాయో అనే యోచనలో ప్రజలు ఉత్కంఠతగా ఎదురుచూస్తున్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల నిఘా



**గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

పంచాయితీ ఎన్నికల సందర్భంగా మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘాను కొనసాగిస్తున్నారు. ఈనెల 11న మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ పోలింగ్ జరగనుండగా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించే క్రమంలో ముందస్తుగా కొన్ని గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. మండలంలోని గూడూరు, గుండెంగ, పొనుగోడు, ఏపూరు, గన్యచక్ర తండా, తేజావత్ రామ్ సింగ్ తండా గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఊట్ల, మట్టేవాడ, శ్రీ హనుమాన్ తండా గ్రామాలను నక్సల్స్ ప్రభావిత గ్రామాలుగా గుర్తించి అక్కడ మరింత ప్రత్యేక నిఘాను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో సి ఆర్ పి సి 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాల నుండి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ట్రబుల్ మాంగర్స్, షీటర్స్, పొలిటికల్ ట్రబుల్ మాంగర్స్ గా గుర్తించిన 290 మందిని ఇప్పటికే బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఎస్సై గిరిధర్ రెడ్డి కోరారు.




## పంచాయతీల్లో ప్రచార జోరు

(మొదటి పేజీ తరువాయి..)

అదే విధంగా ఆటోలు ట్రాలీలో ప్రత్యేక ప్రచార వాహనాలుగా ఏర్పాటు చేసుకొని మైకుల ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

### ప్రచారంలో అభ్యర్థులు బిజీబిజీ...

పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పోలింగ్ తేది కరాటకారంతో సమయం సమీపిస్తున్న కొలది అభ్యర్థులు ఇంటింటికి తిరిగి తమ ప్రచారాన్ని మరింత జోరుగా సాగిస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బరిలో ఉండే సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు మెంబర్లు ఆయా పార్టీల కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి ఓటర్లను ప్రసనం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపుతూ ఇతర పార్టీల నాయకులందరూ ఓటర్లకు విజ్ఞప్తి చేసుకుంటుంటే అధికార పార్టీ నాయకులు తమకు అవకాశం కల్పించాలని తమ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వేడుకుంటున్నారు. అయితే ప్రజలు మాత్రం విజ్ఞలతో ఆలోచించి తమకు ఎవరు నాయకుడుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందో అన్ని కోణాల్లో యోచించి వారిని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఓటర్ల ప్రసన్నం కోసం ప్రత్యేక ఆఫర్లు... ఎన్నికల ఆఫర్లో ఉన్న అభ్యర్థులు కచ్చితంగా గెలవాలని ఆశతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని పంచాయతీల్లో బరిలో ఉండే అభ్యర్థులు తమను గెలిపిస్తే పంచాయతీలు సిసి రోడ్లు, డ్రైనేజీలతోపాటు వీధిలైట్ల సమస్యలు ఇతర సమస్యల నుండి పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారు. మరోవైపు కొంతమంది అభ్యర్థులు తమను గెలిపిస్తే నిరుపేద గర్భిణీలకు సర్పంచ్ కిట్ కింద రూ. 2016 లో అందజేస్తామని అభినమిస్తున్నారు. మరోవైపు పంచాయతీలో దివ్యాంగులు నడవలేని వారు ఎవరైతే ఉంటారో వారి ఇళ్ళకి రేషన్ షా పు నుంచి ఉచిత రవాణా సరుకులు చేరవేసే లాగున చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు. తమ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని తమకు ఒక్క అవకాశం కల్పించాలని వేడుకుంటున్నారు. గతంలో తమ కుటుంబ సభ్యులు పాలనలో ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధితో పాటు తమను బలపరిచిన పార్టీ బలాలను చూపిస్తూ ఇతర పార్టీల బలహీనతలను ప్రజలకు వివరిస్తూ విజయం సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

### సర్పంచ్ బరిలో పట్టబద్రులు...

పంచాయతీ ఎన్నికల సర్పంచ్ పరిధిలో ఈసారి పట్టభద్రులు ఉన్నట్లు తెలుస్తోంది డిగ్రీ బిఎస్సి ఎంఎస్సీ పూర్తి చేసిన వారు గత నాయకుల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి చెల్లించి తాముంటే కచ్చితంగా అభివృద్ధి చేసి చూపిస్తామంటూ ప్రజల్లోకి వస్తున్నారు. తాము చదువుకున్న చదువు తమ పంచాయతీలు అభివృద్ధికి పనికొస్తుందని పంచాయతీకి రావాల్సి న నిధులను కచ్చితంగా తీసుకొని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తామని అభ్యమిస్తున్నారు. తమకు అవకాశం కల్పించండి ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా అన్ని రకాల అవసరాలు తీర్చడానికి పంచాయతీ తరపున పోరాటానికి తాము సిద్ధంగా ఉన్నామంటూ వేడుకుంటున్నారు. ఉద్యోగం కోసం చదువు కాదని ఇలా తమ గ్రామాల అభివృద్ధికి కూడా తమ చదువు ఉపయోగపడుతుందంటే తమకు చాలా సంతోషంగా ఉందంటూ ఓటర్లను విజ్ఞప్తి చేసుకుంటున్నారు.

### మరలా మాజీ లేనా? కొత్త వారికి కూడా అవకాశం ఉందా..

గతంలో పంచాయతీ సర్పంచ్ చేసిన వారు రిజర్వేషన్ లో భాగంగా ఈసారి కూడా వారే బరిలో ఉండడంతో మాజీలకు మరల అవకాశం కల్పిస్తారా... లేదా కొత్తగా బరిలో ఉన్న అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తారా అనే విషయాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అయితే బిఆర్ఎస్ పాలన తర్వాత మార్పు కావాలని కోరుకున్న ఓటర్లు స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా మార్పు కోసం చూస్తే ఖచ్చితంగా కొత్తవారే సర్పంచ్ పీఠం ఎక్కే అవకాశం ఉంటుందని, ఏదైనా ప్రలోభాలకు గురైతే మరల మాజీలే పదవిని దక్కించుకుంటారంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**కొణిజర్ల డిసెంబర్ 07 ప్రభాత వార్త:**



రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన పల్లిపాడు ఏనుకూరు రహదారిపై తీగల బంజర గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ద్విచక్రవాహనంపై ఓ యువకుడు ఏనుకూరు వైపు నుంచి పల్లిపాడు వైపు వెళుతున్నాడు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనం గ్రామ సమీపంలో వాగు దూసుకెళ్ళటంతో కిందపడ్డాడు. దీంతో నుదుటిపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సమాచారం అందించడంతో క్షతగాత్రుని చికిత్స నిమిత్తం 108 సిబ్బంది ఖమ్మం తీసుకువెళ్లారు. క్షతగాత్రుడు మద్యం సేవించి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపసంహరణకు బుజ్జగింపు యత్నాలు జోరుగా భేరసారాలు

**కారేపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త**

సింగరేణి మండలం లో మూడవ విడతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగియడంతో పోటీలో ఉన్న ప్రత్యర్థులను తమ నామినేషన్ ఫారాలను ఉపసంహరించుకునే విధంగా బుజ్జగింపుయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. కొన్ని పంచాయితీలలో ఏకంగా బేర సారాలు ప్రారంభమయ్యాయి. సింగరేణి మండలం మొత్తంగా 41 గ్రామపంచాయతీల సర్పంచులకు నామినేషన్లు 257 వచ్చినవి .అందులో కొన్ని తిరస్కరించబడగా 235 నామినేషన్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. ఇకపోతే 356 వార్డులకు 860 నామినేషన్లు రాగా రిజెక్ట్ కాగా 838 మిగిలాయి. పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణకు 9వ తేదీ వరకు గడువు ఉంది. మండల పరిధిలోని కొత్త తండా టేకులగూడెం కొత్త కమలాపురం గిద్దవారిగూడెం గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కానున్నాయి. ఆయా పంచాయతీలలో ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో అధికారికంగా ఈ నెల 9వ తేదీన ప్రకటించనున్నారు. దీంతో గ్రామాల్లో ప్రచారం ఊపందుకుంది.ఏకగ్రీవమనే ముసుగులో.. రూ. లక్షలు ఆశచూపి సర్పంచి, ఉప సర్పంచి స్థానాల్ని కొందరు కైవసం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు దాఖలు చేసిన నామినేషన్లలో కొందరిని ఒప్పించి ఏకగ్రీవం చేయాలనే ప్రయత్నాలు అక్కడక్కడా కనిపిస్తున్నాయి. బలవంతపు ఏకగ్రీవాలు చెల్లవంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే ఉత్తర్వులిచ్చినా బేరసారాలు ఆగలేదు. ఒక స్థానానికి ఒకే అభ్యర్థి నామినేషన్ వేసిన పక్షంలో స్వీయ ధ్రువీకరణ పత్రాలు రాయించుకునే విధంగా ఎన్నికల సంఘం చర్యలు తీసుకున్నా.. వేలం పాటల ఖిపంచాయితీఖి కొనసాగుతూనే ఉంది.ఒకప్పుడు ఊరిని ఆదర్శంగా నిలిపేందుకు అంతా ఏకతాటిపై నిలబడి మంచి అభ్యర్థిని సర్పంచిగా ఏకగ్రీవం చేసుకునేవారు. గ్రామానికి అవసరమైన అన్నిరకాల పనుల్ని చేపట్టే బాధ్యతను కలిసికట్టుగా ఎంచుకున్న పాలకవర్గానికి అప్పగించేవారు. కానీ ఇప్పుడు ధన ప్రభావంతో ఏకగ్రీవానికి అర్థం మారిపోతోంది. డబ్బున్నవారే పదవుల్ని కొనుక్కునే పరిస్థితులు నెలకొన్నాయి. వారిచ్చే నిధులతో ఊరి అవసరాల్ని తీర్చుకోవచ్చంటూ.. గ్రామ పెద్దలు కూడా ఎవరు ఎక్కువ డబ్బు ఇస్తే వారికి పదవులను కట్టబెట్టేందుకు సిద్ధపడుతున్నారు. దీంతో స్థిరాస్తి వ్యాపారులు, ఆర్థికంగా బలం ఉన్నవారు సులభంగా డబ్బును ఎరవేస్తూ ఈ పీఠంపై కూర్చుంటున్నారు. వేళ్ల మీద లెక్కపెట్టే స్థాయిలో అక్కడక్కడా నిజాయతీగా ఏకగ్రీవాల్ని చేపడుతున్న గ్రామ పంచాయతీలు కూడా ఉన్నాయి. ఈ నెల 9వ తేదీన పంచాయితీలలో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా వెలువడితే గ్రామపంచాయతీల్లో ప్రచారం జోరందుకుంటుంది.

## రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీ లు అమలు కాలేదు

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, హైదరాబాద్ టీపీసీ సభ్యులు భట్టు నాగే శ్వరరావు ఇందిరాపార్కు వద్ద ఆదివారం నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపి నిర్వహించిన మహా ధర్నాలో కేంద్ర మంత్రి గంగాపు రం కిషన్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరా ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో రైతు, మహిళ, యువత, విద్యా,వైద్య రంగంలో ప్రతి వర్గానికీ జరిగిన అన్యాయం ను తె లంగాణ రాష్ట్ర ప్రజలకు వివరించారు.ఆ రు గ్యారెంటీలతో ప్రజలకు మాయ మాట లు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలం పూర్తి అయిన కూడా ప్రజలకు చేసిన వాగ్దానాలను అ మలు చేయకుండా మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని,హామీలు నెరవేర్చేవరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలు ఓట్ల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పే రోజులు దగ్గరున్నాయని డాక్టర్ కే.లక్ష్మణ్, డీకే అరుణ, మల్కా కొమరయ్య,అంజిరెడ్డి, వెంకటరమణారెడ్డి,పాయల్ శంకర్,మహేశ్వర్ రెడ్డి,పైడి రాకేష్, సుధాకర్ రెడ్డి ప్రసంగించారు.

## మండలంలో రాందాస్ నాయక్ సుడిగాలి పర్యటన

**వైరా రూరల్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త)**



వైరా మండలంలో స్థానిక శాసనసభ్యులు రామదాసు నాయక్ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన పర్యటన సాగింది తాటిపూడి రెబ్బవరంగొల్లపూడి వల్లపురం పాలడుగు దాచాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకతీతంగా పారదర్శకతతో అమలుచేసి ఇచ్చామని దాదాపు వైరా మండలంలో 20 కోట్లకుపైగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు గ్రామాల అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ సర్పంచ్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శీలం వెంకట నర్సిరెడ్డి టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు బొర్ర రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పువాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ట్రస్మ వైరా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా టికె. ప్రసన్నన్

**తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త**



వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటి ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్శల్ విద్యాలయానికి చెందిన టికె. ప్రసన్నన్ ఎన్నికయ్యారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మ) సర్వసభ్య సమావేశం నాగులవంచ శ్రీ ఆదర్శ హైస్కూల్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రాథమిక పాఠశాలలు రెన్యువల్ గుర్తింపు కూడా 10 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి చింతకాని, బోనకల్, వైరా, కొణిజర్ల, తల్లాడ, ఏన్కూరు మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటిను ఎన్నుకున్నారు. ట్రస్మ డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్శల్ విద్యాలయానికి చెందిన టికె. ప్రసన్నన్, ట్రెజరర్‌గా జే. నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా మారిమ్మక్యూలేట్ కరస్పాండెంట్ యమునా దాస్, గౌరవ అధ్యక్షుడిగా పల్లిపాడుకు చెందిన ఎన్. మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏన్కూరు సాయి విద్యానికేతన్‌కు చెందిన ఇంద్రారెడ్డి, ఈసీ మెంబర్లుగా వీరపనేని మల్లిఖార్జునరావులను ఎన్నుకున్నారు.

## తల్లాడలో అయ్యప్ప భక్తుల ఇరుముడి తరలివచ్చిన అయ్యప్ప భక్తులు



**తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

తల్లాడలోని అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. అర్చకులు మణికంఠ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక ఫ్రూట్ మర్చంట్‌లో ఇరుముడి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరాగా ఇరుముడి కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. భక్తుల రద్దీతో తల్లాడ నుండి మల్లారం సబ్‌స్టేషన్‌కు వెళ్ళే రహదారి క్రిక్కిరిసిపోయింది. దాదాపు 80 మంది అయ్యప్ప భక్తులు శబరిమలై వెళుతుండగా వారి బంధువులతో ఫ్రూట్ మర్చంట్ క్రిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు లాలయ్య, పొన్నం శ్రీకాంత్, బయ్యారపు బాలకృష్ణ, పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి), బొడ్డు మల్లయ్య, బొడ్డు సత్యం పాల్గొన్నారు.




## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం డివిజన్ ఉపాధ్యక్షులుగా బండ ఇంద్రారెడ్డి

**.ఏన్కూరు,డిసెంబర్ 07, ప్రభాతవార్త :**



తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం ఖ మ్మం జిల్లా అధ్యక్షులు కాంతారావు అధ్యక్షతన నాగులవంచ గ్రామంలో శ్రీ ఆ దర్శ విద్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మండల కేంద్రమైన ఏన్కూరు గ్రామానికి చెందిన శ్రీ సాయి విద్యానికేతన్ విద్యాలయం కరెస్పాం డెంట్ (ప్రిన్సిపాల్) తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్య సంఘం(ట్రస్మా)వైరా డివిజన్ ఉపాధ్యక్షులుగా బండ ఇంద్రారెడ్డి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బండ ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ..ప్రైవే ట్ పాఠశాలల హక్కుల కోసం తమ వంతు ప్రయత్నం చేసి..గ్రామీణ ప్రాంతా లలో అక్షరాస్యతను పెంచుటకు కృషి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల ఖ్యాతిని పెంచుటకు కృషి చేస్తానని ఆయన అన్నారు.వైరా డివిజన్ లో గల ప్రైవేట్ పాఠశాలలకు చెందిన కరెస్పాండెంట్స్,జిల్లా కమిటీ అందరూ ప్రత్యేకంగా ఇం ద్రారెడ్డిని అభినందించారు.

## మానవత్వం చాటుకున్నా వైరా పోలీస్



**వైరా టౌన్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త)**

చలి తీవ్రత అధికముగా ఉన్న నేపథ్యంలో వైరా మున్సిపాలిటీ లో పారిశుధ్య కార్మికులుగా ( స్వీపర్లుగా) పనిచేస్తున్న 40 మందికి వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్వెట్టర్లు అందజేశారు.ఈ సందర్భంగా వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ ఒకవైపు చలికి గజ గజ వణుకుతూ ఉదయము సూర్యరష్మి వచ్చేంత వరకు సాధారణ ప్రజలు ఇంట్లో నుండి బయటకు అడుగు పెట్టె పరిస్థితి లేకపోయినా, మున్సిపాలిటీ సిబ్బంది తెల్లవారు జామున 4 గం లకే లేచి పట్టణములోని రహదారులను శుభ్రపరుచుతు, ఎటువంటి దుర్గదము వాసనలు లేకుండా రహదారులను అద్దాము లాగా ఉంచడములో ఈ పారిశుధ్య కార్మికుల పాత్ర అనిర్వచ నీయమని. అందులో మహిళా కార్మికుల సేవలు అసమాన్యమని అందుకే వీరికి చలి తీవ్రత దృష్ట్యా నూలు స్వెట్టర్లు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎస్సై పవన్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వీరన్న , పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. తమ కష్టాన్ని గుర్తించి స్వెట్టర్లు అందించిన పట్టణ ఎస్ ఐ పుష్పాల రామారావు కు మున్సిపాలిటీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నుండి భూక్య సుమన్ నాయక్ బహిష్కరణ

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాల పురం తండాకు చెందిన భూక్య సుమన్ నాయక్ ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్క రించినట్లు కామేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు,మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం,మాజీ స ర్పంచ్ లు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్,బండి నరసింహారావు ఆదివారం కామేపల్లిలో నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు.పంచాయతీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిం చడంతోపాటు పార్టీ అభ్యర్థి పై రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచినందుకు పార్టీ నుండి అతనిని బహిష్కరిస్తున్నట్టు వెల్లడించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు భూక్య కిషన్,ఎల్.రామ్ చంద్, గుడివాడ శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కంటి చూపు.. కాంతివంతం

## 18 నెలల్లో 1625 మందికి కంటి శస్త్రచికిత్సలు

## గిరిజన ప్రాంతాల్లో అంధత్వ నివారణకు పెద్దపీట

## భద్రాచలంలో 250 మందికి కంటి అద్దాల పంపిణీ

**భద్రాచలం ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో అంధత్వ నివారణ కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరంలో గడిచిన 18 నెలల్లో 190 గ్రామాలకు చెందిన 1625 మంది లబ్ధి పొందారు. ఈ శ్రేణిలో ఆదివారం చివరి బ్యాచ్‌గా 250 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కె.దామోదర్రావు, కార్యనిర్వాహణాధికారి, శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానం, బి.రవిబాబు, డిసిహెచ్ఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో దామోదర్రావు మాట్లాడుతూ !!పేద, వృద్ధులకు తిరిగి కంటి చూపు కలిగిన దృశ్యాన్ని చూడటం ఎంతో ఆనందదాయకం. ఈ గొప్ప సేవ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు అభినందనీయులు" అన్నారు. అలాగే డిసిహెచ్ఎస్ బి.రవిబాబు మాట్లాడుతూ !!190 గ్రామాల ప్రజలకు శస్త్రచికిత్సలు చేసి అంధత్వాన్ని నిర్మూలించే ప్రయత్నం ప్రశంసనీయది. వైద్యసిబ్బంది, స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు" అన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్. కాంతారావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ !!జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ వి. రాహుల్ సహకారంతో ఈ శిబిరాలు విజయవంతమయ్యాయని కృతజ్ఞతలు తెలిపారు. అదనంగా డా.లయన్ కమలారాజశేఖర్, లయన్ నక్కా వెంకన్న యాదవ్, తిప్పన సిద్ధులు, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వి. కామేశ్వరరావు, కురిచేటి రాము, కురిచేటి శ్రీనివాస్, జి.సంజీవరావు, లయన్ గోల్లు భూపతిరావు, లయన్ గట్టు వెంకటాచారి, లయన్ యం.సిద్ధా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మారుతి నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు !! సిబ్బంది సేవలు అందించారు.








# పాయం ఆశీస్సులు అందుకున్న సర్పంచ్ అభ్యర్థి పూజారి రజిత

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూజారి రజిత నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా ఆయన ఆశీస్సులు తీసుకున్నారు మార్పు మొదలైందని విజయం సాధించి తన దగ్గరకు రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమ కంటి పిచ్చిరెడ్డి, దుగ్గెంపూడి శేశి రెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, పూజారి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వ్యయ నియమావళిని కచ్చితంగా పాటించాలి.

## దుమ్ముగూడెం చర్ల మండలాల్లో పర్యటించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు లావణ్య నోడల్ అధికారి ఎ వి రెడ్డి

**దుమ్ముగూడెం. ప్రభాతవా**

వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కచ్చితంగా ఎన్నికల నియమావళిని వ్యయ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల వ్యయ నియమావళి పరిశీలకురాలు లావణ్య ఎన్నికల వ్యయ నోడల్ అధికారి ఏవి రెడ్డి లు అన్నారు ఆదివారం దుమ్ముగూడెం చర్ల మండలాల్లో వారు పర్యటించారు దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలు అభ్యర్థుల వ్యయ వివరాలు నమోదు చేసే రిజిస్టర్లు షాడో రిజిస్టర్ రసీదులు తదితర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులు మండల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమాలని తప్పకుండా పాటించాలని వ్యయ వివరాలను తగిన ఆధారాలతో నమోదు చేయాలని సమయానుసారంగా రిపోర్ట్ లు సమర్పించాలని అభ్యర్థులకు తెలిపారు అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల్లో పారదర్శకంగా వ్యవహరించాలని ఏమైనా లోపాలను గుర్తిస్తే తక్షణమే సరిదిద్దుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ ఎం పీ ఓ వీరారెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు





# ఆసుపత్రిలో అకస్మాత్ తనిఖీ

## సామాన్యుడిలా వచ్చి..

## అధికారుల నిర్లక్ష్యం బయటపెట్టిన సబ్ కలెక్టర్

**భద్రాచలం ప్రభాతవార్త డిసెంబర్ 7:**

ప్రభుత్వ ఆసుపత్రులు పేదల ప్రాణాధారాలు. కానీ చాలాసార్లు అక్కడి వైద్యం, సేవలపై ప్రజల్లో అనుమానాలుండటం సహజం. ఈ పరిస్థితిని మార్చేందుకు భద్రాచలం సబ్ కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగారు. ఎలాంటి ఆర్భాటాలు, వాహనాల ఊరేగింపులు లేకుండా సాధారణ పౌరుడిలా ద్విచక్ర వాహనంపై ఆదివారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా చేరుకున్నారు. ఆసుపత్రి పరిసరాల్లో సాధారణ వ్యక్తిగా సంచరిస్తూ మొదటగా ఎమర్జెన్సీ విభాగంలో సేవలు అందుబాటులో ఉన్నాయా..? డాక్టర్లు, సిబ్బంది తమ విధుల్లో ఉన్నారా..? అనే విషయాలను తనిఖీ చేసినారు. అనంతరం రోగులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మందుల లభ్యత, శుభ్రత, రోగులకు అందుతున్న ఆహారం, ల్యాబ్ సేవలపై వివరాలు విశదీకరించారు.



# రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు..

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త**



దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో చర్ల మండలానికి చెందిన ఒక యువకుని కి తీవ్ర గాయాలయ్యాయి చర్ల మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన కోరం నాగరాజు అనే యువకుడు లక్ష్మీ నగరం నుండి చర్ల వైపుకు ద్విచక్ర వాహన పై వెళ్తూ ములకపాడు గ్రామం వద్ద ఒక వృద్ధుని ఢీకొని క్రింద కు పడిపోయాడు దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న నాగరాజు ముఖానికి కాళ్ల చేతులకు తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రున్ని దుమ్ముగూడెం పి హెచ్ సి కి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్సలు నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు

# పోటీచేసే అభ్యర్థులు ప్రచార ఖర్చును నమోదు చేయాలి

**బయ్యారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయ వివరాల నమోదు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని మండల ఎంపిడిఓ దీపిక అన్నారు. బయ్యారం మండలకేంద్రంలో రైతువేదిక వద్ద అన్ని గ్రామాల సర్పంచ్, వార్డు మెంబర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు పాటించాల్సిన నియమాలపై అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి 1.5లక్షలు ఖర్చుచేయాలని, వార్డు సభ్యులు 30ఖర్చుచేయాలన్నారు. అదేవిధంగా బయ్యారం, కొత్తపేట గ్రామ పంచాయతీలు 5వేల జనాభాకు మించి ఉండడం వలన సర్పంచ్ అభ్యర్థికి 2.5లక్షలు, వార్డు మెంబర్ 50వేలు ఖర్చు చేయాలన్నారు. ఖర్చుల వివరాలు రిజిస్టర్లో నమోదు చేసి ఎంపిడివో కార్యాలయంలో డిస్టిక్ అబ్జర్వర్స్ సమక్షంలో మూడుసార్లు తీసుకరావాలన్నారు. ఈ నెల 8,10,12తేదీల్లో ఖర్చు వివరాలు తెలుపాలన్నారు. అభ్యర్థులు 12వ తేదీ సాయంత్రం 5గంటల లోపు ప్రచారం ముగించాలన్నారు. ఖర్చు వివరాలు సరిగా చూపకపోతే రాబోయే ఐదు సంవత్సరాలు ఎన్నికల్లో నిలబడే అవకాశం కోల్పోతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహశీల్దారు నాగరాజు, సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, ఎంపీఓ చంద్రమోహన్, ఏజెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గానికి సన్మానం

**కొత్తగూడెం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు, తిరందాస్ యాదగిరి రాష్ట్ర కార్యాలయం లో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనంతుల లక్ష్మీనారాయణ దూలం నటరాజ్ లను ఘనంగా సన్మానించారు. సంఘం బలోపేతానికి జిల్లాల కార్యవర్గ సభ్యులు ప్రతీరోజు కొంత సమయం కేటాయించి ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను గుర్తించి సంఘం లో చేర్పించాలని, పేద పద్మశాలి లను, పేద పద్మశాలి విద్యార్థులకు, పేద చేనేత కార్మికులను గుర్తించి వారికి ఆర్థికంగా సహాయం అందించాలని, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందేలా ప్రతీ ఒక్కరు కృషి చెయ్యాలని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు తిరందాస్ యాదగిరి తెలిపారు. ఉత్తమ ఉద్యోగు లుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఉద్యోగులను, ప్రమోషన్ తీసుకున్న ఉద్యోగులను, ఉత్తమ విద్యార్థులు గా ప్రతిభా పురస్కారాలు అందుకున్న వారిని సంఘం తరపున సన్మానించుకోవాలని, ప్రతీ నెల 500 రూపాయల చేనేత వస్త్రములు కొనుగోలు చేసి, వారం లో రెండు రోజులు చేనేత వస్త్రములు ధరించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య



క్రమంలో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట సంస్థాగత అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిరందాస్ యాదగిరి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎనగాండ్ల రాహుల్ కుమార్, కోశాధికారి ఆలె బాలక్రిష్ణ, ఆర్గనైజేషనల్ సెక్రటరీ సిరందాస్ యాదగిరెందర్, ఉపాధ్యక్షులు పిట్ట ఉమాదేవి, ఆడెపు మల్లిఖార్జున్, బొద్దుల గంగయ్య ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ని కలిసిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితని ఇల్లందు గెస్ట్ హౌస్ లో సింగరేణి కాలరీస్ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేయడం జరిగినది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ ప్రెసిడెంట్గా ఉన్నప్పుడు సింగరేణి కాలరీసు లో కార్మిక సంఘం గుర్తింపు ఎలక్షన్లలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘమునకు మద్దతిచ్చి. అప్పుడు తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘంను గెలిపించడం జరిగినదని అన్నారు. " భారతరత్న బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ గారి ఏప్రిల్ 14 సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. దీనికి కృతజ్ఞతగా సింగరేణి లో హాలిడే



ఇప్పించినందుకు మర్యాదపూర్వకంగా కవితక్కని కలిసి పూల బొకే ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చెర్రిపల్లి నాగరాజు, కే. మనీస్, విక్టర్ , వంగపండ్ల సుమన్ మొదలు వారు ఉన్నారు.

# శ్యామల గోపాలన్ జయంతి

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
పాల్వంచ మండలం సీతానగర్ కాలనీలో ఆదివారం డాక్టర్ శ్యామల గోపాలన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శ్యామల గోపాలన్ ఫౌండేషన్ 2చెర్మన్ ఎన్. సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామల గోపాలన్ విగ్రహ ఆవిష్కరణ చేసి కేక్ కట్టింగ్ కార్యక్రమం జరిగింది. ఆమె చేసిన సేవ కార్యక్రమాల గురించి జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురి పార్టీ ప్రాథమిక సభ్యత్వం రద్దు

**కేతేపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 7** గత కొద్ది రోజులుగా జరుగుతున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పలువురుని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు ప్రకటించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి .శ్రీనివాస్ యాదవ్. తెలిపారు ఈ మేరకు ఆదివారం మండల కేంద్రమైన కేతపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేతుపల్లి మండలం చెరుకుపల్లి మాజీ సర్పంచ్ బోస్క ప్రసాద్. కొండ కింది గూడెం కోట్ల సైదులు. కొండకింది కూడా మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులు మే రెడ్డి .ప్రవీణ్ రెడ్డి కాసన గోడు మాజీ ఎంపీటీసీ. కందుల. మని. లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు వీరికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులకే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07**
పట్టణ కేంద్రానికి చెందిన మేడబోయిన సత్తయ్య ఇటీవలి అకాల మరణం చెందారు. నార్కెట్పల్లి మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుమారులు శంకర్, నాగరాజు లకు మనోధైర్యాన్ని కల్పించారు. 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తులో కూడా ఏ అవసరం ఉన్న మేమున్నామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మేడబోయిన రాంబాబు, లింగయ్య, నాగరాజు,జలంధర్, జక్కల వెంకన్న, తోడుసు పర్వతాలు పాల్గొన్నారు.

# హుస్సేన్ మరణం పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07**



నార్కెట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చౌటబావి గ్రామం కాశి వారిగూడానికి చెందిన అకాల మరణం చెందారు. మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో పైళ్ళ లింగారెడ్డి, ముద్రబోయిన ఐలయ్య, పైళ్ల వెంకటరెడ్డి, జక్కల వెంకన్న తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07**
స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందికి ఈ నెల 6, 7, 8 తేదీలలో మండల పరిషత్ కార్యాలయం నార్కెట్పల్లిలో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే సౌకర్యం ఏర్పాటు చేశామని,ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ మరియు ఐడి కార్డుతో మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించి తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని మండల ఎంపీడీవో ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.




# దేశ ఖ్యాతిని చాటి చెప్పిన మహోన్నత గాన గాంధర్వుడు ఘంటసాల

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వా ల**



**పాల్వంచ రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన మహోన్నత గాన గాంధరుడు ఘంటసాల అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అపరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి సందర్భంగా కాసిం మెగా ఈవెంట్స్ వెంకటేశ్వర కళానాట్యమండలి, పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో ఆదివారం ఘంటసాల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్వాల జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పౌరాణిక,సాంఘిక,జానపద గీతాలు ఆలపించి ఘంటసాల ప్రాచుర్యం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఏడిఈ వై వెంకటేశ్వరరావు, షేక్ కాసిం, షేక్ బాషా, సైదులు, రసూల్, మోలా తదితరులు పాల్గొన్నారు.

# గూడ్స్ రైలు కింద పడి వ్యక్తికి తీవ్రగాయాలు...

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



నిన్న రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో కొత్తగూడెం రైటర్ బస్తి గొల్లగూడెం పక్కనున్న రైల్వే ట్రాక్ పై యూసుఫ్ వయసు 35 సంవత్సరాలు మద్యం మత్తులో రైల్వే ట్రాక్ దాటు తుండగా అటుగా వస్తున్న గూడ్స్ రైలు కింద పడి కుడికాలు విరిగి పోయింది రైల్వే పోలీస్ 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈ ఎం టి స్రవంతి పైలట్ తరుణ్ ప్రసాద్ శతగాత్రుని ఆంబులెన్స్ లో ఎక్కించుకొని ప్రథమ చికిత్స నిర్వహిస్తూ కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని పరిస్థితి విషమంగా ఉండడంతో కొత్తగూడెం వైద్య సిబ్బంది క్షతగాత్రుని మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.

# 108,102 సంస్థ లో ఉద్యోగ నియామకాలు

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
ఈఎంఆర్ఐ సంస్థ ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్స్ సెట్ ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకి హాజరు కాగలరు. అభ్యర్థుల ఎత్తు 5.5 అడుగులు, లైట్ డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జి నంబరు తప్పనిసరిగా ఉండాలని, 10 వ తరగతి పాస్ అయి ఉండాలని, ఆధార్ కార్డు, పాన్ కార్డు తీసుకురావాలి. ఎంపిక చేయు విధానంలో డ్రైవింగ్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని, 35సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు రావాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎక్కడైనా పనిచేయాల్సి ఉంటుంది. రామవరంలోని మాతశిశు ఆస్పత్రి లోని 108 అండ్ 102 ఆఫీస్లో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇతర సమాచారం కోసం 9704738677 నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

## ఆదరించండి కుటుంబ సభ్యుడనవుతా

### పాలంపేట గ్రామ అభివృద్ధి నా ధ్యేయం

### పాలంపేట గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చల్లగొండ రాజు





**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** నన్ను ఆదరించి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే మీ కుటుంబాలలో నేనొక సభ్యుడన వుతానని పాలంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చల్లగొండ రాజు అన్నారు. ఆదివారం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో తమ జిల్లా నాయకుడు మల్కా రమేష్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులు కూడా గ్రామానికి తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ పాలంపేట గ్రామంలో వాడవాడల సీసీ రోడ్లు, మిషన్ భగీరథ మంచినీటి సరఫరా, ప్రాథమిక వ్యవసాయ కేంద్ర భవనం, రైతు వేదిక, అటవీ శాఖ భవనం, తదితర అభివృద్ధి పనులను బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే చేసుకున్నామని రాజు తెలిపారు. మన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయానికి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే యునెస్కో గుర్తింపు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేవాలయానికి నిధులు ఇవ్వకుండా మొండి వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. నేను గత మూడేళ్లుగా గ్రామ ప్రజల మధ్యలో ఉంటూ సాధక బాధకాలలో కుటుంబసభ్యుడిగా ఉంటూ కడు బీద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని రాజు పేర్కొన్నారు. ఇకముందు కూడా ప్రజా సమస్యల కోసం పోరాడుతూ అధిక నిధులు తీసుకురావడంలో ముందుంటానని తెలిపారు. పాలంపేట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా నని నన్ను గెలిపిస్తే అంచనాలకు మించి అభివృద్ధి చేసి చూపిస్తానని సవాల్ చేశారు. గ్రామంలో ఎక్కువగా కోతుల బెడద ఉందని వాటి నిర్మూలనకు కృషి చేస్తానని అలాగే సైడ్ కాలువల నిర్మాణం, గ్రంథాలయం, క్రీడా ప్రాంగణం, కుల సంఘాల కోసం కమ్యూనిటీ హాల్స్, రామప్ప దేవాలయం నుండి పాలంపేట మెయిన్ రోడ్ కు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, అంగనవాడి భవనాలు, వీటన్నింటిని తప్పనిసరిగా నెరవేరుస్తానని రాజు హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలకు దేవాలయాలకు తన వంతు సహకారం అందిస్తానని ప్రజాసేవే పరమావధిగా పని చేస్తానని నాకు మీ ఆశీస్సులతోపాటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నవించుకున్నారు.

## ఘనంగా బ్రహ్మ దేవ్ శర్మ ఐఏఎస్ 10 వర్ధంతి

### ఘన నివాళులర్పించిన గొండ్వాన సంక్షేమ పరిషత్...



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** భూమికి అడవికి ఆదివాసులకు వారధిగా నిలబడ్డా బ్రహ్మదేవ శర్మ ఐ ఏ ఎస్ 10వ వర్ధంతి సభ గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన ఈ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, కొమరం భీం కాలనీ ఆదివాసులు బీడీ శర్మకు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసుల ఆత్మబంధువు, ఆదివాసి హక్కుల గొంతుక బీడి శర్మ అని పూనెం సాయి అన్నారు. బీడీ శర్మ ఆదివాసుల పక్షాన సుదీర్ఘ పోరాటం చేశారని, ఆదివాసుల స్వయంపాలన కోసం నాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆదివాసుల ఆత్మ బంధువును కోల్పోవడం బాధాకరమని అన్నారు. మొట్టమొదటి వచ్చి ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పనిచేసే ఒక రూపాయి జీతం తీసుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసే క్రమంలో ఎన్నో దాడులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసులపై దమనకాండ కొనసాగిస్తూ ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకపు ఆదివాసులను ఈ ప్రభుత్వం నయవంచన చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి తీరని అన్యాయం చేసిందని అన్నారు. కొన్ని ఏజెన్సీ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో లంబాడి వర్గానికి చెందిన అభ్యర్థులకు సర్పంచ్ పోటీ చెపిస్తున్నారని, ఎలా అవకాశాలు కల్పిస్తుందని దీని ఆదివాసి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఏ పార్టీ అయితే లంబాడి వర్గానికి చెందిన వ్యక్తులకు అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం ఇచ్చిందో ఆ పార్టీల్ని ఏజెన్సీ గ్రామాల నుండి బహిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రాజేష్ గోపి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చాపూర్ అభివృద్ధి నా ప్రధాన కర్తవ్యం

### కాంగ్రెస్ బలపరిచిన పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి జంపాల ప్రభాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మచ్చాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే నా ముందున్న కర్తవ్యం అని పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జంపాల ప్రభాకర్ అన్నారు. ఆదివారం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ సాగునీటి కోసం ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి సీతక్క చొరవతో మచ్చాపురానికి వ్యవసాయానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. మంత్రి సీతక్క అండదండలతో పెండింగ్లో ఉన్న పెన్షన్లు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు. సిసి రహదారులు సెంట్రల్ లైటింగ్ అప్ అప్డేటింగ్. సైడ్ డ్రెయిన్ నిర్మాణాలు పూర్తి చేస్తానని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, వంటి ప్రజ ప్రయోజన కార్యక్రమాలను ప్రభుత్వం విరాటంకంగా కొనసాగిస్తుందని భవిష్యత్తులో మరిన్ని ప్రజాకర్షణ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టబోతుందని అన్నారు. ఇంకా పట్టాలు కాని వారి భూములను పట్టా చేసేందుకు అక్క సుముఖంగా ఉన్నారని సీతక్క చొరవతో పట్టాల కార్యక్రమం పూర్తవుతుందని అన్నారు. ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని అభివృద్ధి అంటే మచ్చాపురంలో ఎలా ఉంటుందో చూపించేందుకు సర్వం సిద్ధంగా ఉన్నానని ఈసారి ఓటు వేసి గెలిపించాలని ప్రాధేయపడ్డారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

### వాంకుడోత్ రాజు, సర్పంచ్ అభ్యర్థి.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

బాలాజీ నగర్ గ్రామపంచాయతీ స్వతంత్ర అభ్యర్థి వాంకుడోత్ రాజు గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని ప్రచారంలో గ్రామ ప్రజలును కోరారు. ఆదివారం నాడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విస్తృత ప్రచారంలో భాగంగా రాజు ప్రజలతో మాట్లాడినారు. గ్రామంలో ఇప్పటి వరకు పూర్తి కాకుండా ఉన్న అంతర్గత రహదారులను, సిసి నిర్మాణాలుగా మార్చుతానని, తంగెళ్ల కుంట పోయే దారిలో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు. దీనితో రైతుల సమస్యలు తీరుతాయన్న ఆశాభావాన్ని రాజు వ్యక్తం చేశారు. దాంతోపాటు వీధిలైట్లు, అర్హులైన వారికి పింఛన్లు, ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చినారు

## గ్రామపంచాయతీకి పూర్వ వైభవం సిపిఎంతోనే సాధ్యం

### సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామపంచాయతీకి పూర్వ వైభవం సిపిఎం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామం పరిధిలో స్థానిక సంస్థల సర్పంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవేంద్ర ప్రజలతో మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పంచాయితీ కార్యాలయం అభివృద్ధి వ్యవస్థ అన్ని రంగాలలో కుంటుబడిపోయిందని అన్నారు. గత 25 సంవత్సరాలు సిపిఎం పాలనలో సాగిన అభివృద్ధి గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పది సంవత్సరాలు వెనక్కి పోయిందన్నది ప్రజలు గుర్తించిన వాస్తవమని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పంచాయతీని ప్రగతి పదంలో తీసుకుపోయే సత్తా సిపిఎం పార్టీకే ఉందని అన్నారు.

## మండల కేంద్రంలో పోటీకి బిజెపి వార్డు సభ్యులు

**వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవార్త :**









స్థానిక సంస్థల ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలవుతుండగా రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను వేగవంతం చేస్తున్నాయి. ఈ క్రమంలో వెంకటాపూర్ గ్రామపంచాయతీ వివిధ వార్డుల్లో బీజేపీ పార్టీ నుంచి యువ అభ్యర్థులు వార్డు పోటీలోకి దిగడం ప్రస్తుత రాజకీయ వాతావరణంలో చర్చనీయాంశమైంది. మార్పు, అభివృద్ధి, పారదర్శక తఈ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని యువత ముందుకు రావడం గమనార్హం. వార్డుల్లో ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లోపాలు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు, వెలుతురు సదుపాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు చేరువ కావాలని అభ్యర్థులు చెబుతున్నారు. వాటి పరిష్కారానికై కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. బిజెపి యువత బరిలోకి దిగడంతో వార్డు స్థాయి రాజకీయాల్లో కొత్త ఉత్సాహం తిరిగి కనిపిస్తోంది. అయితే ఈసారి యువతా సోషల్ మీడియా ప్రచారంతో యువ అభ్యర్థులు ప్రతి ఇంటికీ చేరుతున్నారు. బీజేపీ యువ అభ్యర్థుల ప్రవేశం ఇతర పార్టీల వ్యూహాలను ప్రభావితం చేస్తోంది. వార్డు స్థాయిలో చిన్న చిన్న సమస్యలు పెద్ద ఇబ్బందులు సృష్టిస్తున్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం కోసం తాము పోటీ చేస్తున్నామని బీజేపీ అభ్యర్థులు చెబుతున్నారు. ప్రజలకు చేరువగా ఉండే నాయకులే కావాలని ఓటర్లు కోరుకుంటున్న నేపథ్యంలో యువత ప్రవేశం ఆశాజనకంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో బిజెపి యువత మార్పు కోసం బరిలోకి రావడం స్థానిక ఎన్నికల్లో కొత్త శకానికి నాంది కావొచ్చు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రభాతవార్త ఏటూరు నాగారం డిసెంబర్ 7:**



స్థానిక జడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో 199293 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా చాలాకాలం తర్వాత ఒకే చోట అందరూ కలుసుకోవడంతో ఆప్యాయత పలకరింపులతో చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. చదువుకున్న పాఠశాలను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తుకు తెచ్చుకుంటూ సందడి చేశారు. అనంతరం ఆయావృత్తుల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన వారు వారి వివరాలను తెలుపుతూ కుటుంబ సభ్యుల వివరాలు తెలుపుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దిగ్విజయం చేసిన తోటి మిత్రులు సప్పిడి రాము, తుమ్మ సంజీవరెడ్డి, ఎల్ ఎస్ గౌడ్, యుగేందర్, కిరణ్, సాంబయ్య, లకు తోటి మిత్ర బృందం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రస్మ వైరా డివిజన్ అధ్యక్షుడిగా బోడేపూడి కిరణ్

**చింతకాని ప్రభాత వార్త డిసెంబర్ 7..**

.ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(ట్రస్మ) సర్వసభ్య సమావేశం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం జరిగింది. ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. ప్రాథమిక పాఠశాలల రెన్యువల్ రికగ్నైజేషన్ కూడా 10 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఈ సమావేశానికి చింతకాని, బోనకల్, వైరా , కొణిజర్ల, తల్లాడ ఏన్కూరు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్మా డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, కార్యదర్శిగా తల్లాడకు చెందిన పి. ప్రసన్నన్, ట్రెజరర్ గా



జె.నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా యమునా దాస్, గౌరవాధ్యక్షుడుగా ఎన్. మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఇంద్రారెడ్డి, ఈసీ మెంబర్గా వీరపనేని మల్లికార్జునులను ఎన్నుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా బాధ్యులు సంక్రాంతి రవికుమార్, పోతినేని భూమేష్, ఉమా శంకర్, మల్లెంపాటి రంజిత్ పాల్గొన్నారు.

## పేద, మధ్య తరగతి ప్రజలకు బత్తినేని ట్రస్ట్ వైద్య సేవలు ఓ వరం

**బోనకల్, ప్రభాతవార్త :**

విజయవంతంగా బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు కొనసాగుతున్నాయని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలో బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం బీపీ, షుగర్, కంటి 63 వ ప్రత్యేక వైద్య శిబిరం ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి ప్రజలకు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు ఓ వరమని అన్నారు. మండల ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. వైద్యులు సిలివేరు సదానందం మాట్లాడుతూ.. రక్తపోటు అధికంగా ఉన్నవారు బరువు పెరుగుదలను నియంత్రించుకుంటూ, క్రొవ్వు పదార్థాలు, వేపుళ్ళు, కేకులు, జంక్ ఫుడ్స్ కి చాలా వరకు దూరంగా ఉండాలన్నారు. మాంసాహారం నుండి లభించే క్రొవ్వులను, డాల్డా, వెన్న, హైడ్రోజినేటెడ్ నూనెలను చాలా వరకు తగ్గించుకోవాలని కోరారు. ఉప్పులో సోడియం అధికంగా ఉంటుందని, ఉప్పు అధికంగా తింటే శరీర ద్రవాల అసమతుల్యత పెరిగి రక్తపోటుని అధికం చేస్తాయని తెలిపారు. అందువల్ల ఉప్పు వాడకాన్ని తగ్గించాలని, బీ.పి. ఉన్నవారు రోజుకి 23 గ్రా. ఉప్పు



కంటే ఎక్కువ తీసుకోకూడదని, బీ.పి. మరీ ఎక్కువగా ఉంటే రోజుకి 1 గ్రాము ఉప్పును మాత్రమే వాడుకోవాలని సూచించారు. మండల ప్రజలు ఈ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంపులో వైద్యులు సదానందం వైద్య సేవలు అందించగా బత్తినేని ట్రస్టు సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపి డబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు, క్యాంప్ సహాయకులు బొమ్మినేని కొండలరావు చేతుల మీదుగా పేషెంట్లకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరీ పూర్ణ చందు, మాతంగి శ్రీనివాసరావు, కొంగర కృష్ణయ్య, కొంగర భాస్కరరావు, బోళ్ళ ప్రసాద్ రావు, సహాయకులు యంగల గిరి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా

స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎత్తుకడలు వేస్తున్న నాయకులు.

అధిక గ్రామ పంచాయతీల కైవసం కోసం కాంగ్రెస్ నాయకుల విశ్వ ప్రయత్నాలు.

ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థులు

మండలంలో కూటమి వైపు మొగ్గు చూపుతున్న ప్రజలు..

**బోనకల్, ప్రభాతవార్త:**




రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా అంటూ మండల ప్రజలు అంటున్నారు. మరో నాలుగు రోజుల్లో జరగనున్న గ్రామపంచాయతీ. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఏ పార్టీకి ఆ పార్టీ వారు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీలు ఉండగా అధికారం కాంగ్రెస్ పార్టీకి ఎన్ని పంచాయతీలు కైవసం చేసుకోనున్నాయి.? మండలంలో కొన్ని పంచాయితీలలో సిపిఎం, బ్మి ఆర్ఎస్ తెలుగుదేశం, బిజెపి లు పొత్తులు ఉండగా అధికంగా గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతున్నదా అనేది మండలంలో నడుస్తున్న చర్చ.? దీనికి తోడు మండలంలో ఒకటి రెండు గ్రామపంచాయతీలో సర్పంచ్ కి స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీ చేశారు. స్వతంత్ర అభ్యర్థుల పోటీతో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూరుతుందా, లేదా లాభం చేకూరుతుందా అనేది మండలంలోని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన వారి నామినేషన్ ఉపసంహరణ కొరకు కాంగ్రెస్ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేశారు. కానీ వారి ప్రయత్నాలు కొన్ని చోట్ల ఫలించాయి. మరి కొన్నిచోట్ల ఫలించలేదు. స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండడంతో కాంగ్రెస్ నాయకులలో కొంత అలజడి ఉన్నట్లు మండలంలో నడునున్న చర్చ.? నామినేషన్ ఉపసంహరించుకొని స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. వీరి ప్రచారం తో వివిధ పార్టీల నాయకులు మరిన్ని ఎత్తుగడలు వేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది.? అధికంగా గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీకి చేసుకోవడానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

### మారుతున్న రాజకీయ సమీకరణాలు

భారత్ శాస్త్ర సమిత్‌భారత రాష్ట్ర మా22 గ్రామపంచాయతీలలో కలకోట గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయినది. మిగతా గ్రామపంచాయతీలో కూడా నాయకులు ఏకగ్రీవ్యానికి విశ్వ ప్రయత్నాలు చేసిన వారి ఫలితం దక్కలేదు. కానీ ఎవరికి వారు మాత్రం ప్రచారంలో దూసుకుపోతున్నారు. పోటీ చేసిన అభ్యర్థులు మాత్రం తమ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు. మరి కొంతమంది అభ్యర్థులు ప్రచారం చేస్తూనే కొంత అసహనంతో ఉన్నట్లు తెలుస్తుంది.? గ్రామాల్లో ప్రజలు మాత్రం ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ఉద్దేశంతోనే ఒక తాటిపై ఉన్నట్లు ఉన్నట్లు విశ్వసిన్య సమాచారం.? మండలంలోని గ్రామాల్లో నర్పంచ్ గా పోటీ చేసిన అభ్యర్థులు ప్రచారంలోకి వెళుతుంటే ప్రజలు ఆప్యాయంగా పలకరిస్తూ విజయం నీదేనంటూ ఆశీర్వదిస్తున్నారు. ఏది ఏమైనా ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజకీయ పరిణామాలు ఎవరికి అర్థం కాని పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తుంది

## ప్రపంచీకరణ పేరుతో జరిగే విధ్వంసాన్ని ఆపాలి

**కే. ఆనందాచారి తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

నేడు ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ ల పేరుతో మానవ సంబంధాల మధ్య జరిగే విద్వేషాలను నిరోధించుటకు తెలంగాణ సాహితీ సంస్థకృషి చేయాలని తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి కె ఆనందాచారి కోరారు. ఆదివారం భువనగిరి పట్టణ శివారులోని తెలంగాణ హోటల్ లో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ సాహితీ సంస్థ ఆవిర్భావ" సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి పాలకులు దేశంలో ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ పేరుతో మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు , తినే తిండిని మార్చివేసి , వస్తువుల వినిమయం పెంచారని ఆయన అన్నారు.తదితరులు పాల్గొన్నారు




## వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**ముదిగొండ ప్రభాతవార్త**



.గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ముదిగొండ మండలంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. రాజకీయ పార్టీల మధ్య సమీకరణాలు, గ్రామాల్లో గుత్తాధిపత్య పోటీలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఇదే సమయంలో నియోజకవర్గంలో పారదర్శకంగా, నేరాలేమీ జరగకుండా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఫ్లైయింగ్ స్కాడ్ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నాయి.ముదిగొండలో ఫ్లైయింగ్ స్కాడ్, డిప్యూటీ తహసీల్దార్ కర్ణకర్, పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి ప్రధాన రహదారులు, వద్ద వాహనాలను ఒక్కొటిగా తనిఖీలు చేపట్టారు. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం, సరఫరా అయ్యే అవకాశం ఉన్నందువల్ల ప్రతీ వాహనాన్ని ఆపి తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు

## పంచాయితీ ఎలక్షన్లో అభ్యర్థులు ఖర్చు పెట్టే ప్రతిరూపాయను లెక్క కట్టాలి

**ముదిగొండ ప్రభాతవార్త.**



రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎంపీడీవో శ్రీధర్ స్వామి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రచారం కోసం చేసే ఖర్చులను పకడ్బందీగా నమోదు చేయాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టంగా తెలియజేశారు. అభ్యర్థులు ప్రచారంలో భాగంగా ఉపయోగించే వాహనాలు, మైక్‌సెట్‌లు, బ్యానర్లు, ప్రచార సామగ్రి, గుంపు సమావేశాలకు అయ్యే వ్యయం సహా ప్రతి ఖర్చు అంశాన్ని ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు.ప్రతి గ్రామ పంచాయతీకి కేటాయించిన రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు) ఎన్నికల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయ్యే వరకు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని ఎంపీడీవో చెప్పారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు లోబడి సాగేందుకు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచనలు ఇచ్చారు.ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా, నిధుల దుర్వినియోగం జరుగకుండా ప్రతి గ్రామంలోపాలనా వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీధర్ స్వామి ఆదేశించారు.

# అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి

## యజ్ఞ నారాయణపురం సర్పంచ్ అభ్యర్థి నాగబత్తిని సుజాత

**కల్లూరు, ప్రభాతవార్త**



అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మండలంలోని యజ్ఞ నారాయణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి నాగ బత్తిని సుజాత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సుజాత స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు గడిచిన రెండు సంవత్సరాల్లో చేసిన అభివృద్దే తనను గెలిపిస్తాయన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని , అదేవిధంగా స్థానిక కాంగ్రెస్ నాయకుల మద్దతుతో గ్రామాభివృద్ధికి తోడ్పడుతానని పేర్కొన్నారు.

# కేస్లీ గెలుపు నల్లేరు పై నడకే

**రుద్రంపూర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**




గతంలో పంచాయతీ సర్పంచ్ గా, ఎంపిపి గా పనిచేసిన అనుభవంతో పాటు గతంలో ఆమె హాయంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో ఉన్న బానోత్ కేస్లీ గెలుపు నల్లేరుపై నడకే అని తెలుస్తోంది. బ్యాట్ గుర్తుపై ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీని తనకు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పంచాయతీ అభివృద్ధిపై సమగ్రమైన అవగాహన కలిగిన నాయకురాలిగా గత అనుభవాలను యాదిలో ఉంచుకొని పంచాయతీని మరింత అభివృద్ధి వైపు నడిపిస్తానని హామీ ఇస్తున్నారు. సర్పంచ్ పదవితో పాటు ఎంపీపీగా పనిచేసిన అనుభవం ఉన్న కేస్లీని గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# సర్పంచ్ బరిలో పట్టభద్రురాలు

## అవకాశం కల్పించండి అభివృద్ధి చేసి చూపిస్తా: అనూష

**రుద్రంపూర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



పంచాయతీ సర్పంచ్ పదవి ప్రస్తుతం మరింత క్రేజ్ సంపాదిస్తుంది.. ఎందుకంటే గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి స్థానంలో పట్టభద్రురాలు ఎంఎస్సీ జువాలజీ పూర్తి చేసిన బానోత్ అనూష పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఆమె బరిలో నిలిచారు. చదువుతోపాటు మంచి అణుకువ కలిగిన అనూష ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తనకు ఒక అవకాశం కల్పించాలని కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరించి, పంచాయతీని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని వేడుకుంటున్నారు. ప్రజలు సైతం పట్టభద్రురాలు గెలిపించేందుకు ఆసక్తి చూపించినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

# శ్యామల గోపాలన్ జయంతి

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**




పాల్వంచ మండలం సీతానగర్ కాలనీలో ఆదివారం డాక్టర్ శ్యామల గోపాలన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామల గోపాలన్ విగ్రహా ఆవిష్కరణ చేసి కేక్ కట్టింగ్ కార్యక్రమం జరిగింది. ఆమె చేసిన సేవ కార్యక్రమాల గురించి జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## పంచాయతీల్లో విస్తృత ప్రచారం

**రుద్రంపూర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ బలపరచిన రుద్రంపూర్ అభ్యర్థి బానోత్ కేస్లీ బ్యాట్ గుర్తు, గౌతంపూర్ అభ్యర్థి బానోత్ అనూష బ్యాట్ గుర్తు వీరి గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మరియు ఐ ఎన్ టీ యు సి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఇంటింటి ప్రచారం



నిర్వహించడం జరిగినది. ఎన్నికల ప్రచారం లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్రా రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీషులతో రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ, గౌతంపూర్ అభ్యర్థి బానోత్ అనూష గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఐ ఎన్ టీ యు సి యూనియన్ శ్రేణులు ఎంతో ఉత్సహం తో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఐ ఎన్ టీ యు సి నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# హాస్టల్ లో అంబేద్కర్ వర్ధంతి

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షెడ్యూల్ క్యాష్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ కాలేజీ గర్ల్స్ హాస్టల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా పరిషత్ చైర్పర్సన్ గడిపల్లి కవిత, సింగరేణి రిటైర్డ్ ఉన్నతాధికారి గడిపల్లి కృష్ణ ప్రసాద్, తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ హాస్టల్ సంక్షేమ అధికారి కృష్ణవేణి , డాక్టర్ అంబేద్కర్ సేవలను భారతదేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని అందరూ కొనియాడారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేనిది భారతదేశం లేదని భారతదేశం ముఖచిత్రం అంబేద్కర్ ని భారతదేశం అభివృద్ధి చెందడానికి అనేక కార్యక్రమాలను రూపొందించడంలో తనదైన పాత్రను వహించడం జరిగిందని తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా తన భార్య పిల్లలు చనిపోయిన ఆ బాధను దిగమింగి మనకు గొప్ప భారత రాజ్యాంగాన్ని అందించడం జరిగిందని భారతదేశం అభివృద్ధి చెందాలంటే భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేసే విధంగా విద్యార్థులందరూ పాటుపడాలని అతిథులు విద్యార్థులకు పిలుపునిచ్చారు.





# నిరంతర సాధనే విజయానికి నాంది

## శంభో॥ టీం జెర్సీ ని ఆవిష్కరించిన డిఎస్పి

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

క్రీడాకారులు నిరంతరం సాధన చేయడం కారణంగా మనం ఎంచుకున్న క్రీడారంగంలో కచ్చితంగా విజయం సాధించడం సునాయాసం అవుతుందని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్ సూచించారు. కొత్తగూడెం కు చెందిన జతిన్ గోల్డ్ సాయి కృష్ణ స్పాన్సర్ చేసిన శంభో 11 టీం జెర్సీని ఆదివారం డిఎస్పి ఆవిష్కరించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరిలో క్రికెట్ పట్ల ఎంతో ఆసక్తి ఉంటుందని, శంభో 11 టీం క్రీడాకారులందరూ సాధన చేసి విజయాలు సాధించాలని అభిలాషించారు. టీషర్ట్లు స్పాన్సర్ చేసిన సాయి కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఎస్బి శ్రీనివాస్, వన్ టౌన్ సిఐ కరుణాకర్, టూ టౌన్ సిఐ ప్రతాప్, టీం సభ్యులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఏరియా లైసెన్ సేల్ ఆఫీసులో అంబేద్కర్ వర్ధంతి

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

భారతరత్నబాబా సాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా లైసెన్ సేల్ ఆఫీసు యందు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోకు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ పి పి కె వెంకటేశ్వర్లు పాల్గొని అంబేద్కర్ ఫోటోకు (చిత్రపటానికి) పుష్పగుజ్జాలు సమర్పించి నారు పూలదండ వేసి ఘనంగా శ్రద్ధాంజలి తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమం సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసంగిస్తూ... బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే ఎక్కడ లేదని, భారతదేశ ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారంటే అది అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే ముఖ్యమని తెలియజేశారు. అందుకు మనమందరము బాబాసాహెబ్ అంబేద్కర్కి ఘనమైన నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. అంతోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... భారతదేశ ప్రజలకు అందరికీ సమానమైన ఓటు హక్కు కల్పించి ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి దక్కుతుందని తెలియజేసినారు భారతదేశంలో ఓటు హక్కు నినాదం మన వేదం లేకుండా అందరూ రోజాకు వినియోగించుకునే విధంగా స్వేచ్ఛ కల్పించినాడు అని బాబాసాహెబ్ యొక్క దూరదృష్టి ఎంత గొప్పదో ఓటు విలువ ద్వారా తెలుస్తుంది. తెలియజేసినారు అట్లాగే నేను హిందువుగా పుట్టినాను కానీ హిందువుగా మరణించను హిందూమతంలో ఉన్న మూఢనమ్మకాలను నమ్మలేక వారు బుద్ధిజం ఐదు లక్షల మందితో మహారాష్ట్ర తీసుకున్నారు అని పేర్కొన్నారు. వారి యొక్క ఆ బుద్ధ భగవానుని సన్నిధిలో వారి యొక్క ఆత్మ శాంతి చేకూర్చాలని ఘనంగా శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొజ్జ రవి, కే హాథిరం లైసెన్ ఆఫీసర్ కార్పొరేట్ ఏరియా, ముల్కల శ్రావణ్ కుమార్ లైజన్ సెల్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ డాక్టర్ మాలతి లైజన్ ఆఫీసర్ కార్పొరేట్ ఏరియా, జిమ్మిడి మల్లేష్ ట్రెజరర్ కాంబ్లీ మైత్రి బందు, పర్సనల్ మేనేజర్ హెచ్ ఆర్ డి కార్పొరేట్ ఏరియా తదితరులు పాల్గొన్నారు.






# సంగీత మధురిమల జల్లు"భలే మంచిరోజు "

### ఖమ్మంలో అమర గాయకుడు ఘంటసాలకు అజరామర నివాళి

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 7 ప్రభాత వార్త:**

సుధాస్ ఎంటర్టైన్మెంట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘంటసాల జయంతిని పురస్కరించుకొని భారీ ఎత్తున నిర్వహించిన "భలే మంచి రోజు" కార్యక్రమం సంగీత మధురిమలు కురిపించింది. తోలుత స్వర్గీయ





ఘంటసాల, 29 ఏళ్ల భలే మంచి రోజు విజయాల సారధి, ఇటీవల పరమ పదించిన పంచాంగం విజయసారధి చిత్ర పటాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిటైర్డ్ ఉన్నతా ధికారి అరుణ్ కుమార్, సుదాస్ ఎంటర్టైన్మెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసుదేవ్, ప్రముఖ న్యాయవాది కాటమనేని రమేష్, డాక్టర్ నాగబత్తిన రవి, నెల నెలా వెన్నెల నిర్వాహకులు ఏ ఎస్ కుమార్, శేషుబాబు, జి ఎల్ ఎన్ శాస్త్రి, జయంతి శాస్త్రి, సునాది వినోదిని బాద్యులు సత్యనారాయణ సుదాస్ ఎంటర్టైన్మెంట్ బాద్యులు శతగోపం సుదర్శన్, వినీలా సుదర్శన్, ఎస్ వి రమణ తదితరులు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పాటల ఝరిని లాంచనంగా ప్రారంభించారు. తరువాత ఇంద్రనోమిక సంగీత నాట్యాలయం విద్యార్థులు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో జయ జయ శ్రీమన్నారాయణ, జయ జయ వినాయక గీతాలకు అద్భుతమైన నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాట్య గురువు మీనా కుమారిని డాక్టర్ వాసుదేవ్ తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు. తరువాత భలే మంచి రోజు కార్యక్రమం లో బి ఏ నారాయణ, కే ప్రవీణ్ కుమార్, బి వినోద్ బాబు, ఎస్ వి రమణ, సురేఖా మూర్తి, గాయత్రీ నారాయణన్, సురభి శ్రావణి తదితరులు తమ గాన ప్రవాహంలో ఖమ్మం ప్రేక్షకులను ఓల లాడించారు. తోలుత బి ఏ నారాయణ కానరావా కైలాస నివాస ప్రార్థనా గీతం పాడి శుభారంభం చేశారు. అనంతరం ప్రవీణ్ కుమార్ డాక్టర్ చక్రవర్తి చిత్రంలోని మనసున మనసై పాటను, గాయత్రీ నారాయణన్ చిరంజీవులు చిత్రం లోని తెల్లారని స్వామి, మరల బి ఏ నారాయణ జరిగిన కథ చిత్రంలోని భలే మంచి రోజు శీర్షికా గీతం, సురేఖా మూర్తి ఇద్దరు మిత్రులు చిత్రంలోని పాడవేల రాధిక పాడి ఆకట్టుకున్నారు. అత్యంత రస రమ్యంగా సాగిన ఈ కార్యక్రమం పంచాంగం విజయసారధికీ అంకితం చేస్తూ నిర్వహించారు. అరుణ్ కుమార్ మూగ మనసులు సినిమా లోని పాడుతా తీయగా పాట పాడి అలరించారు. వినోద్ బాబు అర్చేస్ట్రా అందించిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన శ్రీ మణి తన అద్భుతమైన వ్యాఖ్యానంతో మెప్పించారు. అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇన్ని సంవత్సరాలుగా సక్సెస్ కావటానికి కారణం అయిన విజయసారధి జ్ఞాపకంగా ఈ కార్యక్రమం ప్రతి ఏటా ఇదే స్థాయిలో గొప్పగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మహ్మద్ అజీజ్, మహ్మద్ జాన్ సాహెబ్, కాళ్ళ పాపారావు,డాక్టర్ భార్గవి, సునాద వినోదిని బాద్యులు పి లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యాయవాదుల వన మహోత్సవం

**ఖమ్మం లీగల్,ప్రభాతవార్త**

ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఖమ్మం పట్టణం, చెరుకూరి మామిడి తోట లో ఘనంగా న్యాయవాదుల వనమహోత్సవం ను నిర్వహించారు. ఈ వనమహోమహోత్సవం లో ముఖ్య అతిధి గా జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి. రాజాగోపాల్ పాల్గొని, ప్రసంగించారు. వన సమారాధన బారతీయుల సంస్కృతి అని, న్యాయవాదులు కుటుంబం తో వచ్చి ఆనందంగా గడపడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. న్యాయవాదులు ఎంతో ఉల్లాస భరితంగా పాల్గొన్నారు. న్యాయమూర్తులు కె. ఉమాదేవి, వి.అపర్ణ, డి. రాంప్రసాద్, ఎం. అర్చనాకుమారి, కె. దీపా, బి. రజని, వై. బిందుప్రియా, వి. మాధవి, శివరంజని, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్య నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గద్దల దిలిప్ కుమార్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్

**అశ్వాపురం, ప్రభాత వార్త**



69వ ఎస్ జి ఫ్ అండర్ 14 బాయ్స్ క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలను హెవీ వాటర్ ప్లాంట్ హోమిబాబా క్రికెట్ గ్రౌండ్ నందు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి గౌరవ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు హెవీ వాటర్ ప్లాంట్ జీఎం ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వీ నరేష్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీల్లో మొదటి స్థానం రంగారెడ్డి జట్టు రెండో స్థానం హైదరాబాద్ జట్టు చేజిక్కించుకుంది.

## బదిలీ కార్మికుడికి ఆర్థిక సహాయం

**అశ్వాపురం, ప్రభాత వార్త**




అశ్వాపురం మండలంలోని ఆమెర్ద కాలనీకి చెందిన ఇరుగు సాంబశివరావు ఐటీసీ పి ఎస్ పీ డి కర్మాగారంలో బదిలీ కార్మికుడిగా పని చేస్తున్నాడు. అయితే ఇతను గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో అతని వైద్య ఖర్చుల కోసం ఐటీసీ లో పని చేస్తున్న మాదిగ ఉద్యోగులు (ఎం ఈ ఫ్)మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అతని స్వగృహానికి వెళ్లి యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.అలాగే సాంబశివరావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమం లో ఎం ఈ ఫ్ కమిటీ అధ్యక్షులు మిరియాల నరసింహారావు,గౌరవ అధ్యక్షులు చక్కా వెంకటేశ్వర్లు,సీనియర్ నాయుకులు కేసుపాక నరసింహారావు, చల్లా వెంకటనారాయణ,కనకం వెంకటేశ్వర్లు, గుర్రం తిరుమలరావు,ఇస్రం శ్రీనివాసరావు, సూదిపాక రాజబాబు,మధు మహారాజ్, కౌలూరి రవి,మిరియాల నాగరాజు, రాగా రవి, చక్కా నాగరాజు,మిరియాల శ్రీనివాసరావు, మిరియాల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవనికి కృషిచేసిన కంది సుబ్బారెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే పాయం

### ఏకగ్రీవమైన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక,ప్రభాతవార్త,డిసెంబర్ 7.**

మండల పరిధిలోని కిష్టాపురం,పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీలు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక జరగడం తెలిసిందే. మొత్తం మూడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా మూడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులే ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంలో కిష్టాపురం పాత రెడ్డిపాలెం పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్లు ఏకగ్రీవంగా ఎన్నిక రావడంలో కృషిచేసిన మాజీ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి ఎంతో కృషి చేశారు ఏకగ్రీవంగా పంచాయతీలు ఎన్నిక కావడంలో సహకరించిన కంది సుబ్బారెడ్డిని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మణుగూరులో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కిష్టాపురం సర్పంచ్ కారం పాపారావు,పాత రెడ్డిపాలెం సర్పంచ్ సాగబోయిన నాగ కుమారి ని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు.ఇద్దరు సర్పంచులు ఏకగ్రీవం చేయడంలో ముఖ్య పాత్ర వహించిన కంది సుబ్బారెడ్డిని సైతం శాలువాతో సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ సర్పంచ్ పదవిని బాధ్యతగా స్వీకరించాలని,పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.సర్పంచులను ఏకగ్రీవం చేసిన ప్రజలకు ప్రత్యేకంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మణుగూరు పోలీస్ స్టేషన్ ఎదుట రేగ ధర్నా

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 7:**



మణుగూరు లో బీఆర్ఎస్ ప్రచార ఆటోపై కాంగ్రెస్ గుండాలు భౌతిక దాడులు పాల్పడ్డారంటూ వారిని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పోలీస్ స్టేషన్ ఎదుట పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదివారం ధర్నా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడు తూ దాడులకు పాల్పడ్డ వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తొలుత మణుగూరు ప్రధాన రహదారి పై బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైఠా యించి ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుగ్గొండిలో 91మంది

### అభ్యర్థుల బరిలో నిలిచారు

దుగ్గొండి,డిసెంబర్7,ప్రభాతవార్త



దుగ్గొండి మండలంలోని 34 గ్రామ పంచాయితీలకుగాను వివిధ పార్టీల నుండి 91మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.ఆదివారం సర్పంచ్ అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు సర్పంచ్‌లు ఉపసంహరించుకోగా 91మంది అభ్యర్థులు పంచాయితీ ఎన్నికల పోటీలో నిలిచారు.వార్డు నెంబర్లకు 570మంది బరిలో నిలువగా ఈనెల 14వ తేదీన వారి భవితవ్యం తెలనుంది.నారాయణతండ గ్రామ పంచాయితికి అజ్మీర నిర్మల ఏకగ్రీవంగా ఎనుకున్నారు.8 వార్డునెంబర్లు ఏకగ్రీవంగా ఎనుకున్నారు.కాగా దుగ్గొండిలో వార్డునెంబర్ ఏకగ్రీవం 1 తొగర్రాయిలో 9 వార్డు,కేశవపురం 2 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. కేశవపురంలో 1వ వార్డు గుడిమహేశ్వరంలో 1,2,3,4 వార్డులు చంద్రయ్యపల్లిలో 3 అయ్యాయి అన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట,డిసెంబర్7,ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం ఉమ్మడి పాపయ్య పేట ధర్మ తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య బాలు కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు.మాజీ సర్పంచ్ భార్య మంగమ్మ ఇటీవల మృతి చెందింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తండాకు చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్. జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి,సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, గ్రామ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య,మండల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్గశిర ఆరుద్ర రుద్రాభిషేకం

నెక్కొండ,డిసెంబర్7,ప్రభాతవార్త

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా రుద్రాభిషేకాలు జరిగాయి.సంవత్సరంలో పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వదినంతో సమానమైన మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు బి.వి.ఎన్.శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు కూడా అధిక సంఖ్యలో హాజరై పంచామృత అభిషేకాలు చేశారు.శివ భక్తుల శివనామ స్మరణతో ఆలయం కిటకిటలాడింది.బ్రహ్మ విష్ణు సంవాదంలో పరమశివుడు స్తంభ రూపంలోకి మార్గశిర ఆరుద్ర నక్షత్రం రోజున నిరాకారుడిగా అదృశ్యమై మహాశివరాత్రి పర్వదినాన లింగ రూపంలో దర్శనమిచ్చారని,అందుకే మహాశివరాత్రి పర్వదినంతోపాటు మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం విశేష ఫలితాలను ఇస్తూ భక్తులు శివుని అనుగ్రహం పొందేందుకు దోహదం చేస్తుందని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి అన్నారు.ఈ రోజున రుద్రాభిషేకాల్లో పాల్గొన్న భక్తులకు ఈతి బాధలు తొలగిపోతాయన్నారు.కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర సేవాసమితి ప్రతినిధులు భూపతి వీరన్న,రాములు,కిషన్,గోపీనాథ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపురం,డిసెంబర్7,ప్రభాతవార్త



ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో ఓటు మన ఆయుధం వేదిక ద్వారా గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.స్థానిక ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు గ్రామ పౌరులే అని వారి ఆస్తులను అమ్ముకుని అప్పులు చేసి ఓటర్లకు ప్రలోభాలు అందించి ఇబ్బందుల పాలు అవుతారని గెలిచిన అభ్యర్థి సైతం అభివృద్ధి చేయలేక అవస్థల పాలు అవుతారని అందుకే గ్రామ ప్రజలంతా ప్రలోభరహితంగా ఓట్లు వేసి గ్రామ అభివృద్ధి కోసం పాటు పడే వారిని గెలిపించాలని కోరారు.ఓటు మన ఆయుధం వేదిక ద్వారా చేస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా నేడు గ్రామంలోని నాలుగు కూడళ్లలో కరపత్రాలు, డోరు పోస్టర్లు, గోడ పత్రికలు అలాగే ఓటర్ మరియు అభ్యర్థుల ఉమ్మడి ప్రమాణ పత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి విశిష్ట స్పందన వస్తుందని ప్రలోబరహిత ఓటింగ్ చేయడానికి 200కి పైగా ఓటర్లు తమ పేరు నమోదు చేసుకున్నారని,ఎన్నికల నాటికి ఈ సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో చెంచల లక్ష్మీనారాయణ,షేక్ జానీమియా,కల్లూరి రమేష్,వడ్లకొండ కుమారస్వామి,బానోత్ మల్లయ్య,కూస కుమారస్వామి,లింగబత్తుల యాకస్వామి,కెల్లపు శంకరయ్య,కెల్లపు విష్ణుమూర్తి,చేపూరి ప్రశాంత్,కత్తాల వెంకటేశ్వర్ రావు,తక్కలపల్లి వెంకటేశ్వర్ రావు,బండి సాంబరాజు, సముద్రాల మహేందర్,లొంక అశోక్ పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి


నర్సంపేట,డిసెంబర్7,ప్రభాతవార్త



రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడి సోమన్న డిమాండ్ చేశారు.ఆదివారం నర్సంపేట ఏఐకెఎంఎస్ కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటన చేస్తూ దేశంలో చిన్న సన్న కారు రైతులను నాశనం చేయుటకు కొత్తగా 2025 విత్తన చట్టాన్ని తెచ్చి దేశ విత్తన సార్వభౌమత్వాన్ని బహుళజాతి సంస్థలు దేశీయ గుత్తాధిపతులకు అప్పగించాలని,విత్తన బిల్లులో రైతుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమే,బహుళ జాతి సంస్థలే విత్తన ధరలను నిర్ణయించడం రైతులను పీడించి,దోచుకోవడానికి అవసరమైన నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయి అని సోమయ్య అన్నారు.

## తేజావత్ తండాలో దొంగతనం

చెన్నారావుపేట,డిసెంబర్7,ప్రభాతవార్త



కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన సంఘటన మండలంలోని అక్కల్చెడ గ్రామ శివారు తేజావత్ తండాలో ఆదివారం నెలకొంది.తండాకు చెందిన చక్రు కుటుంబం వ్యవసాయ పనులకు వెళ్లారని స్థానికులు తెలిపారు.సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి తాళం పగలగొట్టి ఉందన్నారు.ఇంట్లో బీరువాలో ఉన్న 20 తులాల వెండి పట్టీలు ఒక తులం బంగారం కమ్మలు ఎత్తుకెళ్లారన్నారు.కాగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## సమిష్టి కృషికి దక్కిన ఫలితం

### -స్వచ్ఛ విద్యాలయాలుగా కేజీబీవి,అమృతండ పాఠశాల

చెన్నారావుపేట,డిసెంబర్ 7,ప్రభాతవార్త



తరగతి గదుల్లో కేవలం పాఠాలు బోధించడానికే పరితం కాకుండా ఆ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో సమన్వయం అవుతూ ఓ వైపు పారిశుద్ధ్య నిర్మూలన,మరో వైపు స్వచ్ఛధనం పరిశుభ్రతను పాటించడంతో మండలంలోని కస్తూరిబా గాంధీ,బాలికల గురుకులం అమృతండ ప్రాథమిక పాఠశాలలు జిల్లాలోనే ఆదర్శంగా నిలిచి స్వచ్ఛ విద్యాలయాలుగా రాష్ట్ర స్థాయికి అవార్డుకు ఎంపికైయ్యాయి.కాగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం రేటింగ్ ఇచ్చి ప్రోత్సహాలు అందిస్తుంది.ఇందులో భాగంగా అటు గురుకులం,ఇటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చదువులతో పాటు పాఠశాలల ఆదర్శంపై దృష్టి పెట్టారు.పారిశుద్యాన్ని నిర్మూలించడం,మొక్కలు నాటి పెంచడం,మరుగుదొండ్ల వినియోగం,స్వచ్ఛమైన త్రాగునీరు,చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్ర ఆరోగ్యకరమైన అలవాట్లను విద్యార్థులకు నేర్పించారు.ప్రస్తుతం ఈ పాఠశాలల ప్రాంతం అంతా పర్యవరణానికి మారు పేరుగా నిలిచాయి.కాగా జిల్లా విద్యాశాఖ జిల్లాలో 8 స్వచ్ఛ పాఠశాలలను గుర్తించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేసింది.ఇందులో కేజీబీవీ,అమృతండ పాఠశాల ఉండడంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు సంతోషించి హర్షం వ్యక్తం చేశారు.



**-వీటిని ఆదర్శంగా తీసుకోవాలి: ఎంఈఓ సరళ**

స్వచ్ఛ విద్యాలయాలుగా రాష్ట్రస్థాయికి ఎంపికైనా కేజీబీవి ప్రిన్సిపల్ మిట్టపల్లి జ్యోతి,పాఠశాల హెచ్‌ఎం బానోతు వెంకన్నతో పాటు ఉపాధ్యాయులను ఎంఈఓ బైరి సరళ అభినందించారు.వీటిని మండలంలోని ఇతర పాఠశాలలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## అచ్చుతాపురంలో ఎన్నికల అవగాహన కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ అఖిల మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది కాగా ప్రతి ఓటరు తమ ఓటును బాధ్యతతో వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో అమల్లో ఉండే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి స్పష్టంగా వివరించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడితే తీసుకునే చట్టపరమైన చర్యలను కూడా తెలియజేశారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం తీసుకోవడం లేదా ఇవ్వడం చట్టవిరుద్ధమని, ఓటరు ఏ ఒత్తిడికి లోనవకుండా స్వేచ్ఛగా, భయంలేకుండా ఓటు వేయాలని, రాజకీయ నాయకుల నుండి అసత్య వాగ్దానాలు, ప్రజలను ప్రలోభపెట్టే చర్యలు చట్టవిరుద్ధమని, ఎవరైనా అక్రమ రవాణా, మద్యం పంపిణీ, డబ్బు పంపకం లేదా బెదిరింపులు చేస్తున్నట్లు గమనిస్తే వెంటనే 100 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులు, వార్డ్ నెంబర్లు గా నామినేషన్ వేసిన సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

**పెద్దమండవలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై అశోక్.**

**ముదిగొండ ప్రభాతవార్త.**

గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముదిగొండ మండలంలో శాంతి–భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సీఐ మురళి ఆదేశాల మేరకు పెద్దమండవ గ్రామంలో గ్రామస్తుల అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై అశోక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాల్లో అల్లర్లు, ఘర్షణలు, వర్గపోట్లు వంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎన్నికలను ప్రభావితం చేసే విధంగా ఎవరు వ్యవహరించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు లేదా 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, కలహాలు, అపోహలు పెరగకుండా గ్రామస్థులు పరస్పర సహకారం చూపాలని ఎస్సై అశోక్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో



శాంతి భద్రతలు కాపాడడంలో ప్రజలు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు, కార్యకర్తలు, గ్రామస్తులు నిబంధనలు పాటించాలని, ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా ముగించేందుకు అందరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై అశోక్ తెలిపారు.


## గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం

**ఉదయం ఆరు గంటలకే ఓటర్ల ఇంటి ముందు వాలిపోతున్న అభ్యర్థులు**

**తమ సొంత మేనిఫెస్టో ప్రకటించుకుని కరపత్రాల పంపిణీ**

తిరుమలగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం ఊపందుకుంది. ఒక్కసారి. రెండుసార్లు ఇలా ఎన్నిసార్లు ఇంటి గుమ్మం తొక్కితే అంత బాగా గుర్తుంచుకుంటారన్న భావనతో అభ్యర్థు లు ప్రచారం ముమ్మరం చేశారు. 11న తొలి విడతలో జరుగుతున్న పంచాయతీల్లో మరో రెండు రోజులు గడువు మాత్రమే ఉండడంతో గెలుపు ప్రణాళికలు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు రూపొందిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని, తమ సొంత మేనిఫెస్టో ప్రటించుకుంటూ ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం సాగిస్తున్నారు. ఆలస్యమైతే జనాలు వ్యవసాయ పనులకు వెళ్తారని ఉదయం ఆరు గంటలకే వార్డు అభ్యర్థులు తమ వార్డుల్లో ప్రచారం చేస్తున్నారు. అంతేకాకుండా కొందరు అభ్యర్థులు వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ లను పం పిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కుల సంఘా లు, యువకులు, మహిళా సంఘాలు, ఇతర ప్రాం తాల్లో నివసిస్తున్న ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెడు తున్నారు. ఉదయం ప్రచార సమయం లో తమ వెంట ఉన్న వారికి టిఫిన్లు భోజనాలు చేయిస్తున్నారు. సాయంత్రం సమయంలో ముఖ్య నాయకులకు విందులు సైతం పంపిణీ చేస్తున్నారు. కొంత మంది వార్డు సభ్యులు తమ వార్డుల్లో పురుషులకు మద్యం, మహిళలకు కూల్డ్రింక్ బాటిళ్లు బీర్లు అందిస్తున్నారు. అదే కాకుండా గ్రామాలలో ఎక్కడ చూసినా మద్యంతో ఓటర్లు ఊగుతూ కనిపిస్తున్నారు అధికారుల పరిరక్షణ



లేకపోవడంతో ఏ గ్రామానికి వెళ్లిన విందులు వినోదాలు మద్యంతో ఊగుతూ ప్రచారాలు హోరు ఎక్కుతున్నాయి. రెండు రోజులలో జరిగే ఈ స్థానిక సంస్థలలో గ్రామాలలో మద్యం వీరులై పారుతున్న పోలీసులు ఎక్సైజ్ పోలీసులు నిమ్మకు నేరెత్తినట్లే హవారిస్తున్నారని స్థానికులలో చర్చించుకున్నారు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కొరకు స్థానిక రాజకీయ నాయకులు మద్యం క్వార్టర్లు మరియు తంసపులతో ప్రచారాన్ని సాగించుకుంటూ వెళ్తున్నారు. ఇంకో రెండు రోజులు గ్రామాలలో ఎక్కడ చూసినా మద్య మత్తులోనే ఊగుతూ ఓటర్లు కనిపిస్తారు.




## చాకలి ఐలమ్మ విగ్రహా ప్రతిష్టకు భూమి పూజ

**తిరుమలగిరి డిసెంబర్ 7 ప్రభాత వార్త**



తిరుమలగిరి మండల కేంద్రంలో తిరుమలగిరి మండల రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రజక సంఘం స్థలంలో చాకలి ఐలమ్మ విక్రమ్ ఏర్పాటు కోసం భూమి పూజ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించారు తిరుమలగిరి మండల కేంద్రంలో రజకులకు కేటాయించిన స్థలంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా రజక సంఘం రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమయ్య నరసయ్య భిక్షం దామెర శ్రీనివాస్ మల్లయ్య అమన గంటి సత్యం పరశురాములు నరేష్ యాకయ్య రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**తుంగతుర్తి . డిసెంబర్ 7. ప్రభాతవా**



స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తుంగతుర్తి సి ఐ నరసింహారావు అన్నారు ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఫ్లాగ్ మార్చి నిర్వహించి మాట్లాడుతూ ప్రచార సమయంలో ఎలాంటి అల్లర్లకు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు పోలింగ్ రోజున కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్టు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్య లు చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు క్రాంతి కుమార్, నాగరాజు సర్కిల్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు

## 18వ మహా పడి పూజలో శ్యామ్ గౌడ్

**బీబీనగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన అరిగే వెంకటేష్ గురు స్వామి 18వ మహా పడి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, చంద్రగాని కొండల్ గౌడ్, కడెం నర్సింహా, దేశం విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కిరాణా అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**తిరుమలగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని కిరాణం అసోసియేషన్ నూతన బాడీని ఎలక్షన్ పరిశీలకులు పాలపు చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు నూతన అధ్యక్షునిగా బుస శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కిరాణా అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కిరాణా అసోసియేషన్ సభ్యులకు ఏ ఆపతొచ్చిన నేను ముందుండి ప్రతి సభ్యునికి నా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పారు మన సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండా భాస్కర్ నవీన్ కందుకూరి శీను చేను వెంకన్న సోమ నాగయ్య బుద్ధ రామకృష్ణ సోమ వరప్రసాద్ ఉపేందర్ గంపేట సంతోష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**.ఎమ్మెల్యే మందుల సామేల్..**

**నూతనకల్.. డిసెంబర్ 07 ప్రభాతవార్త..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అలాంటప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి మాతృమూర్తి జెన్నారెడ్డి గీతారెడ్డి ఇటీవల మృతి చెందగా వారి అన్న సమర్పణ కార్యక్రమానికి హాజరై గీతారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు, సర్పంచ్ ల స్థానాలన్నింటిని కైవసం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ వంటి పథకాల అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేయాలని, అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న, యాస యల్లారెడ్డి, కాసోజు మదనాచారి, అనుపమ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, సోమిరెడ్డి, గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య, జలగం యాగానందం, అనంతుల నాగలింగం, లింగాల రాములు గుర్రం మల్లయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురంలో ఎన్నికల అవగాహన కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ అఖిల మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది కాగా ప్రతి ఓటరు తమ ఓటును



బాధ్యతతో వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో అమల్లో ఉండే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి స్పష్టంగా వివరించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడితే తీసుకునే చట్టపరమైన చర్యలను కూడా తెలియజేశారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం తీసుకోవడం లేదా ఇవ్వడం చట్టవిరుద్ధమని, ఓటరు ఏ ఒత్తిడికి లోనవకుండా స్వేచ్ఛగా, భయంలేకుండా ఓటు వేయాలని, రాజకీయ నాయకుల నుండి అసత్య వాగ్దానాలు, ప్రజలను ప్రలోభపెట్టే చర్యలు చట్టవిరుద్ధమని, ఎవరైనా అక్రమ రవాణా, మద్యం పంపిణీ, డబ్బు పంపకం లేదా బెదిరింపులు చేస్తున్నట్లు గమనిస్తే వెంటనే 100 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులు, వార్డ్ నెంబర్లు గా నామినేషన్ వేసిన సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

## నారంవారిగూడెంలో మెచ్చా పర్యటన

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా



నాగేశ్వరరావు ఆదివారం మండలంలో నారంవారిగూడెంలో పర్యటించారు. గ్రామంలో కొద్దిరోజుల కిందట జరిగిన దాడిలో గాయపడి వైద్యం చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మంగా వెంకటేశ్వరరావుని, మంగా గణేష్‌లను మెచ్చా పరామర్శించి ఆరోగ్య పరిస్తితిని అడిగి తెలుసుకున్నారు. మెచ్చాతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

### ఎన్నికల ప్రచారంలో వగ్గెల పూజ

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ కోరారు. ఆదివారం మండలంలోని వినాయకపురం గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం జరిపారు. సర్పంచ్ అభ్యర్థిని కొవ్వసి దీవెనకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో కన్నమ్మ, తుంపటి రమేష్, టిడిపి సీనియర్ నాయకులు బ్రహ్మేంద్రరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పూత, కాత లేని పామాయిల్ తోటను తొలగించిన రైతు

### సందర్శించిన ఆయిల్‌ఫాం గ్రోవర్స్ సొసైటీ నాయకులు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
5 సంవత్సరాలు అయినా పూత కాత లేని 5.5 ఎకరాల పామాయిల్ క్షేత్రాన్ని మండలంలోని వినాయకపురం కు చెందిన రామదేను దుర్గాప్రసాద్ తొలగించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆయిల్ ఫాం గ్రోయర్స్ సొసైటీ బాధ్యులు తుంబూరు మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, చక్రధర్ రెడ్డి, చెలికాని వెంకట్ లు ఆదివారం తొలగించిన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతు రామదేను దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ తొలగించిన తోట కంటే ముందు మరో 5 ఎకరాలు సాగు చేస్తున్నాను ఎకరానికి రమారమి 10 టన్నులు పైనే దిగుబడి వస్తుంది. ఆ క్రమంలో నా మామిడి తోటను పరిశీలించడానికి వచ్చిన నాటి ౬చెర్మన్,



స్థానిక అధికారులు అత్యధిక దిగుబడి తీస్తున్నారని నన్ను అభినందించి మామిడి తోట తీసి పామాయిల్ వేయాల్సిందిగా ప్రోత్సహించారు. వారి సలహా మేరకు 2019 2020లో 5.5 ఎకరాల్లో ఉన్న మామిడి తీసి ఆయిల్‌ఫెడ్ వారు ఇచ్చిన మొక్కలను నాటాను. క్షేత్ర స్థాయి సిబ్బంది, ఉద్యాన అధికారుల సిపార్స్ మేరకు యాజమాన్యం నిర్వహిస్తున్నాను. మొక్కలు నాటిన మూడో సంవత్సరం నుండి పూత రావడంలేదని అనుమానం మొద్కలెంది. క్షేత్రస్థాయి సిబ్బంది సలహాలు పాటిస్తూనే ఉన్నాను. గతేడాది స్థానిక అధికారి ఒకరు చూసి కాయని మొక్కలు తొలగించమని చెప్తే అలానే చేసాను. మిగతా తోట అలానే ఉంది. ఆరు సంవత్సరాలు గా సాగు చేస్తున్నా కాత రావడం లేదని మొత్తం తొలగించాలి అనుకున్నానని" వాపోయాడు. ఈ ఆరు సంవత్సరాల నేను పెట్టిన పెట్టుబడి నష్టపోయినా భవిష్యత్తులో ౬నెనా గెలలు వస్తాయనే ఆశ కోల్పోయి ప్రత్యామ్నాయ పంట సాగు చేయడానికి చూస్తున్నానని అన్నారు. విషయం తెలుసుకున్న రైతులు తోటను సందర్శించి విలేకర్లు తో మాట్లాడారు. ఈ రైతులకు ఇది కాకుండా 15 ఏళ్ల వయస్సు కలిగిన తోటలు ఉన్నాయి. ఈ ప్రాంత రైతులకు ఆయిల్ పామ్ సాగు పై విశేష అనుభవం ఉంది. ఏళ్ల పాటు చూసి, కాపు రాక విసుగు చెంది తొలగిస్తున్నారు. ఈ తోటలో మొక్కలు అసలు క్రాసింగ్ విత్తనాలు కానే కాదు. పూర్తి గా నాసిరకం, స్థానిక తోటలలో గింజలు ప్యాకెట్లలో పెంచిన బాపతులా ఉన్నాయి. భాదిత రైతుల తోటల పరిశీలనకు వెళ్లిన మా బృందానికి పెద్ద సంఖ్యలో రైతుల తమ తోటలు చుడాలని విన్నపాలు రావడంతో స్థానిక ఎన్నికల తరువాత ఈ గ్రామంలో రెండు రోజుల పాటు తోటల పరిశీలన కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ఆయిల్ ఫెడ్ ఎండీ, జీఎం ల తోపాటు హార్టికల్చర్, అగ్రికల్చర్ కమీషనర్ ల ద్రుష్టి కి మరో మారు సమస్య ను తీసుకొని పోవాలని నిర్ణయం తీసుకొన్నామని రైతులకు న్యాయం జరిగే వరకూ విశ్రమించేదిలేదని రైతు సంఘ నాయకులు పేర్కొన్నారు.

## జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు కేజీబీవీ విద్యార్థి ఎంపిక

*దుగ్గొండి,డిసెంబర్7,ప్రభాతవార్త*
జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు కేజీబీవీ విద్యార్థి సమీరా ఎంపికయ్యింది.కస్తూరిబా విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమీరా హైదరాబాదులో నవంబర్ నెల 22 23 24 వరకు జరిగిన పోటీలలో 68కేజీల విభాగంలో తన ప్రతిభ కనబరిచి పసిడి పథకం కైవసం చేసుకుంది.69 ఎస్జీఎఫ్‌అండర్ 17 ఇయర్స్ పోటీల్లో తెలంగాణ జట్టుకు ఎంపికైంది.ఈనెల 8 నుంచి 12 వరకు ఉత్తరప్రదేశ్లో బలియాలో జరిగే జాతీయస్థాయి పోటీలో పాల్గొంటుంది.జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని సమీరాను పీఈటి లావణ్యను స్పెషల్ ఆఫీసర్ మంజుల,జిసిడిఓ ఫ్లోరెన్స్ ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.






## జోరుగా ఇంటింట ప్రచారం

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త :*
దమ్మపేట మేజర్ పంచాయతీ ఎన్నికల్లో జనసేన, సిపిఐ,ప్రజా పంథా మాస్ లైన్ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని పగడాల రమాదేవి ఆదివారం 9,10, వార్డులలో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. సందర్భంగా పగడాల రమాదేవి మాట్లాడుతూ దమ్మపేట



గ్రామపంచాయతీ ఎన్నికలలో తమ పార్టీ తరపున పోటీ చేస్తున్న జనసేన, సిపిఐ, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులను 14 నా జరిగే పంచాయతీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉచిత కరెంట్, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ బండ, రైతుబంధు రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ గా తనకు అవకాశం కల్పించాలన్నారు. తనను గెలిపిస్తే పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే వార్డు సభ్యులను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, కె.వి సత్యనారాయణ, వార్డు సభ్యులు పిట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

*చెన్నారావుపేట,డిసెంబర్ 7,ప్రభాతవార్త*
మండలంలోని పాత ముగ్దంపురం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బండారి సత్యం ,నన్ను మాస కుమారస్వామిలు దశబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం రాకపోవడంతో నిరాశకు లోనై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్, మంచిక రమేష్,పోలేపల్లి రమేష్,దొనికల చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు..

## పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు తప్పవు

*చెన్నారావుపేట,డిసెంబర్7,ప్రభాతవార్త*
కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగ పని చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని గ్రామ పార్టీ అధ్యక్షుడు నన్నుమాస వీరస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ అల్వాల శ్రీనివాస్ అన్నారు. మండల పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని పాత ముగ్ధంపురం గ్రామంలో కార్యకర్తల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ గ్రామంలో చేలా మని అవుతున్న ఇద్దరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌కి అమ్ముడు పోయారని ఆరోపించారు.స్థానిక పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని స్పష్టం చేశారు.పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు పలికిన నేపథ్యంలో బండారి సత్యం,ననుమాస కుమారస్వామికి నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి సంబంధం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలేపల్లి భిక్షపతి,మంచిక బంటీ,డోనికల భార్గవ్,మదాసీ రమేష్,కట్టూరి లక్ష్మణ చారి,ఆలువాల స్వామి,బోత్త, జన్నురమేశ్ ,సంపత్,మదాశి రమేష్,సెంకేసి రంజిత్,హోలీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరి యాదవ్ సేవలు మరువలేనివి

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాత వార్త:**

చిత్తూరు శ్రీహరి యాదవ్ బీసీ ఎస్సీ ఎస్టీలతోపాటు జిల్లాలోని యాదవులకు చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేమని జిల్లా అఖిల భారత యాదవ మహా సభకు వారే మార్గదర్శకులని, వారి ఆశయాలని సాధిస్తామని అఖిల భారత యాదవ మహా సభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్,రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, దుబాకుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.చిత్తారు శ్రీహరి యా దవ్ 14వ,వర్ధంతి వేడుకలను కామేపల్లి మండలం పండితా పురం గ్రామంలో, చింతకాని మండలం అష్టగుర్తి గ్రామంలో, ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ శ్రీహరి యాదవ్



మృతి చెంది సుదీర్ఘకాలం అయినప్పటికీ వారి స్మృతుల ను ఎప్పటికీ మర్చిపోలేమని, అతి చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయి నాయకత్వానికి ఎదిగా రని,ఆ రోజులలో ఎవరికి ఎ ప్పుడు ఎలాంటి ఆపద వచ్చి కబురు వస్తే క్షణం పాటు కూ డా ఆలోచించకుండా సమస్య ను పరిష్కరించే వారని అలాం టి నాయకులను చిన్న వయ సులో కోల్పోవడం అఖిల భారత యాదవ మహాసభకు, జిల్లా యాదవులకు ఇప్పటికీ లోటుగా కనిపిస్తుందని విచా రం వ్యక్తం చేశారు.అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు సింహాద్రి యాదవ్ తో పాటు వక్తలు మాట్లాడుతూ వారు యాదవు ల అభివృద్ధి గురించి ఆలోచిం చే వారని,రాజకీయాలు,వర్గా లు లేకుండా యాదవులు ఐక్యంగా ఉండాలని,ఐక్యంగా ఉంటే ఎవరికి బానిసత్వం చేయాల్సి న అవసరం లేదని ప్రతిసారి చెప్పుడేవారని,వారి ఆశయాన్ని సాధించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.ఈ సందర్భం గా యాదవులు శ్రీహరి యాద వ్ ఆశయాలు సాధిస్తాం సాధి స్తాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్ర మంలో చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్,కనకబండి విజయలక్ష్మి,నన్నే బోయిన పద్మ, పొదిల సతీష్, పొదిల పాపారావు, శీలం పుల్లయ్య, గుండ్ల మన్మధరావు,కొమ్మినేని అప్పారావు,ఎస్.కె రబ్బానీ పాషా,ధరావత్ లాలు,నగేష్, చిత్తారు పెద్ద పుల్లయ్య, చిత్తారు మల్లేశం, గంగదేవుల రమేష్ గంగదేవుల రంగయ్య, వాకదాని కోటేశ్వరరావు రాగం కోటేశ్వరరావు, ఇమ్మడి రామా రావు,సింగాల సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

**ఏన్కూరు,డిసెంబర్ 07, ప్రభాతవార్త**

: వాహన డ్రైవర్లు చలికాలంలో జర జాగ్రత్తగా ఉండండి..ఏమాత్రం ఏమరు పా టుగా ఉన్నా ప్రమాదం తప్పదని పోలీస్ శాఖ సూచించింది.తెల్లవారు జాము నుంచే మంచు తెరలు కప్పేస్తున్నాయి.రోడ్లపై వాహనాలు కనిపించనంతగా పొగ మంచు చుట్టేస్తుంది.ఈ సమయంలో వాహనదారులు ఎంతో అప్రమత్త ముగా ఉండాలి.ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రాణాలు పణంగా పెట్టినట్లే. దట్టమైన పొగ మంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు..రోడ్లు..పాదా చారులు.. జంతువులు..సిగ్నల్ సరిగా కనిపించవని.. వాహనదారులు అప్ర మత్తంగా ఉండాలని ఏన్కూరు ఎస్ఐ నారబోయిన సంధ్య సూచించారు.జా తీయ రహదారులపై వాహనాలు నడిపేవారు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. చలికాలంలో డ్రైవర్లు..ముందు ఉన్న వాహనా లు.. మరి యు ఆగి ఉన్న వాహనాలు..ఎంత దూరం ఉన్నాయో అంచనా వేయడం..క ష్టమవుతుంది.ఈ చలికాలంలో డ్రైవర్లు ఈ క్రింది తెలిపిన జాగ్రత్తలు తీసుకు న్నటే ప్రమాదాలను నివారించవచ్చున్నారు..పొగ మంచు వల్ల ప్రయాణాలు ఆ లస్యం అయ్యే అవకాశాలు ఉంటాయి.నిర్ణీత సమయం కంటే గమ్య స్థానాని కి వెళ్ళవలసిన క్రమంలో కొద్దిగా ముందుగానే బయలుదేరండి..పొగ మంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కనుక ముందుగా బయలుదేరితే డ్రై వింగ్ చేస్తున్నప్పుడు తొందరగా వెళ్లాలనే ఆలోచనను నివారించవచ్చు..తెల్ల వారుజామున మంచులో అతివేగాన్ని మరియు ఓవర్ టేకింగ్ నివారించాల న్నారు..లో బీమ్ లైట్లను వాడాలి.పొగ మంచు వలన హై బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి..విచ్చిన్నమైన ముందు చూడడం కష్టం అవుతుంది..కాబట్టి లో బీమ్ లైట్లు ఉండటం వలన వెనక లైట్లు..మిగతా వాహనదారులకు మీ వాహ నం ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది..ఫాగ్ లైట్లు ఉన్న ఎడల..వాటిని వా డాలన్నారు.ముందు ఉన్న వాహనానికి..మీ వాహనానికి..మధ్య తగినంత దూరాన్ని పాటించాలి.దీనివలన ముందు వాహనం సడన్ గా బ్రేక్ వేసిన..అ దువుతప్పిన దానిని ఢీకొట్టకుండా నివారించవచ్చు..నిర్దేశించబడిన లైన్లో వా హనాన్ని నడపాలి..ఇష్టం వచ్చినట్లు లైన్లో క్రమశిక్షణ లేకుండా నడవడం వల న ముందున్న వాహనాలను గుర్తించడం కష్టం అవుతుంది..వాహనాన్ని నడి పేటప్పుడు కొద్దిగా కిటికీ అద్దాలను దించండి..అద్దాలను దించడం వలన పొ గ మంచు ఒకే దగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్చన్నం అవుతుంది.దానివల్ల డ్రై వర్ దృష్టి మెరుగుపడుతుంది..కొన్నిసార్లు పొగ మంచు ఎక్కువ ఉన్న ప్రాం తాలలో కాసేపు వాహనాన్ని ఆపి మంచు తగ్గిన తర్వాత మరల వాహనాన్ని నడపండి..మీకు ముందు ఉన్న వాహనాలు..రోడ్డు సరిగ్గా కనిపించకపోతే వా హనాన్ని నడపవద్దు..లేనియెడల ముందున్న వాహనము ఎంత దూరం ఉం దో అంచనా వేయడం కష్టం.గమ్యస్థానానికి వెళ్లే తొందరలో తప్పులు చేయవ ద్దు.వాహనాలను సడన్ బ్రేకులు వేయడం వలన స్లిప్పరీ రోడ్డు మీద వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉంది..అందుచేత బ్రేక్ లను నెమ్మదిగా వేయాలని సూచించారు. ఇండికేటర్లను తప్పనిసరిగా వినియోగించాలి..పార్కింగ్ లైట్లు వేసుకుంటే ఇతర వాహనదా రులకు స్పష్టంగా తెలుస్తుంది.

# కండువాలు మారుతున్నాయ్..


**ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంపింగ్..**

**అసంతృప్తులే టార్గెట్.**

**.ఎన్నికల కాలంలో సర్వసాధారణమే.**

**ఏన్కూరు,డిసెంబర్ 07, ప్రభాతవార్త**

:సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థి సొంతంగా పోటీ చేయాల్సి ఉంటుంది. ఏ రాజకీ య పార్టీ గుర్తుపై పోటీ చేసే అవకాశం ఉండదు.కానీ ఆయా పార్టీ లు బలపరి చిన అభ్యర్థులుగా పోటీ చేస్తారు.వీరికి ఎన్నికల సంఘమే ప్రత్యేకమైన గుర్తు లు కేటాయి స్తుంది.ఎన్నికలలో కూడా అభ్యర్థి పలుకుబడి పైనే ఫలితాలు ఆ ధారపడి ఉంటాయి.అయినప్పటికీ ఎన్నికలు అంటేనే రాజకీయ పార్టీలతో ముడిపడిన అంశము. పార్టీలకు గుర్తులపై పోటీ చేయనప్ప టికీ..బరిలో ఉండే అభ్యర్థులకు వెనక నుంచి ఆయా రాజకీయ పార్టీల మద్దతు బహిరంగంగానే ఉంటుంది. ఫలితాల తరువాత సైతం ఆయా పార్టీలు..తమ పార్టీ అభ్యర్థులు ఇంతమంది గెలి చారు అంటూ.. తమ బలాన్ని ప్రచారం చేసుకుం టున్నారు. గ్రామాలలో పగా వేసేందుకు విశ్వ ప్రయ త్నాలు చేస్తుంటారు. ఇందులో భాగం గా..



ఎన్నికల సమయంలో కీలకమైనది పిరాయింపు లు. ఇతర పార్టీల వారిని తమ పార్టీలోకి తీసుకొని బలాన్ని పెంచుకొని విజయం సాధిస్తుంటారు.ము ఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రతి ఓటు కీలకమే.. కాబట్టి చేరికలకు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది.జంపింగ్..జంపింగ్ కు సిద్ధం.. ఇప్ప టికే నామినేషన్ ప్రక్రియ ముగిసింది. అభ్యర్థులు సైతం ఖరారు అయిన ట్లే..ఇక గ్రామాలలో జోరుగా ప్రచారం సాగుతుంది.తమ బలాన్ని నిరూపించు కోవడం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయా పార్టీల నా యకులు చేరికలపై దృష్టి పెట్టారు.పెద్ద ఎత్తున చేరికలను ప్రోత్స హిస్తున్నారు. వారికి నచ్చి జెప్పి..నయానో..భయానో..అప్పజెప్పి కండవాలు కప్పడానికి రె డీగా ఉన్నారు.ఇతర పార్టీలో టికెట్ రానివారిని..రెబల్స్.. అసంతృప్తు లను త మ పార్టీలో కి చేర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. గ్రామాలలో ఆయా పార్టీల క్యాడర్ ను సైతం తమ వైపుకు తిప్పుకుం టున్నారు. ముఖ్యంగా అధి కార పార్టీలో కి చేరికలు చేరేందుకు సిద్ధంగా ఉన్నారు.ఇప్పుడు చేరితే గుర్తిం పుతో పాటు..భవిష్యత్తులో ఇతర పదవులు దక్కే అవకాశం ఉంటుందని భా విస్తు న్నారు.ఆయా నియోజక వర్గాలలో ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు..మా జీ ఎమ్మెల్యేలు.. ఇతర పార్టీల నాయకులకు కండవా కప్పి తమ పార్టీలోకి ఆ హ్వానించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆయా నియోజక వర్గాలలో నాయకులు ఇతర పార్టీ నాయకులను తమ పార్టీ లోకి ఆహ్వానిస్తున్నారు. పలు గ్రామాల లో అభ్య ర్థి నికి బలం ఉంటే..గెలిచే అవకాశాలు ఉం టే..నేరుగా అభ్యర్థులను సైతం పార్టీలోకి రమ్మని ఆహ్వానిస్తున్నారు.ఏదిఏమైనా ఎన్నికల కాలం వచ్చిం దంటే చాలు.. జంపింగ్ ప్రక్రియ సర్వసా ధారణమనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఆపార్టీ నుంచి ఈ పార్టీకి..ఈ పార్టీ నుంచి ఆ పార్టీ కి కండువా మార్చడం పరిపాటిగా మారుతుంది.




## ఉప సర్పంచ్ పదవి..మోచేతికి బెల్లమే.

**ఏన్కూరు,డిసెంబర్ 07, ప్రభాత వార్త**

:గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేయాలని రంగం సిద్ధం చేసుకుని గ తంలో ఓడిపోయిన నాయకులు..మరుకుగా ఉండే కొత్త వ్యక్తులు ప్రజలతో మమేకమై పదవి కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రి జర్వేషన్లతో జలక్ ఇచ్చింది.మండలంలోని పలు గ్రామాలలో సర్పంచ్ రిజర్వే షన్ అనుకూలంగా లేకపోవడంతో పార్టీలో ప్రముఖ పాత్ర పోషించే నాయకు లు..ఎలాగైనా సరే క్యాడర్ కాపాడుకునే దిశగా పావులు కదుపుతూ..కొత్త వ్యూహం పన్నారు.ఆశావాహులకు అర చేతిలో ఆకాశాన్ని చూపించినట్లు.. వార్డు నెంబర్ గా పోటీ చెయ్..ఉప సర్పంచ్ పదవి నీకే..అంటూ అధికార..ప్ర తిపక్షాల నాయకులు ఆశావాహులకు మోచేతికి బెల్లం..పెట్టిన తీరు గ్రామాల లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.అయితే సర్పంచ్..ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాల్సిన నాయకులు తాము చెప్పింది వింటారు.అనే భావన కలిగిన కా ర్యకర్తలతో వార్డ్ మెంబర్ గా పోటీ చేయడానికి..ఆటు అధిష్ఠానానికి విన్నపా లు..ఇక క్యాడర్ లో చీకటి ఒప్పందాలు..ప్రత్యర్థులు సైతం ఒకటై చక్రం తిప్పు దానికి గల కారణం ఉపసర్పంచ్ పదవికి చెక్ పవర్ కలిగి ఉండడమే.దీంతో క్రే జ్ పెరిగిన ఉపసర్పంచ్ పదవికి నేనంటే నేను ఆ పల్లెల్లో వార్డు మెంబర్ల ప్రచా రం జోరు అందుకుంది.వార్డులు..కులాల వారీగా విభజించి మందు..విందుల తో దావత్ లు ఏర్పాటు చేస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.అయితే ఎవరికి చెప్పకు అన్న..రహస్యం ఊరంతా పాకినట్లు కాంగ్రెస్..బీఆర్ఎస్..పార్టీలువా ర్డు మెంబర్లకు ఇచ్చిన ఉపసర్పంచ్ పదవి హామీ ఆయా గ్రామాలలో చర్చనీ యాంశంగా మారింది.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి



**కొణిజర్ల డిసెంబర్ 07 ప్రభాత వార్త:**

ప్రజలందరూ వర్గ బేధాలు వదిలి సామాన్వయంతో ముందుకు సాగి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని స్థానిక కొణిజర్ల ఎస్సై సూరజ్ సూచించారు.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొణిజర్ల మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామలైన రాజ్యతండ, అమ్మపాలెం గ్రామాల్లో శనివారం సాయంత్రం స్థానిక ఎస్సై సూరజ్, సిబ్బందితో కలిసి పోలీస్ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించినారు.అనంతరం ఆయా స్థానిక గ్రామస్తులు, రాజకీయ నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు ఎన్నికల నియమావాలి ప్రకారం నడుచుకోవాలని సూచించి, గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తూ బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ మీ మీ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరినారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించేలా ప్రజలందరూ సమన్వయం పాటించాలని, ఎవరైనా ఎన్నికల నియమావాలిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సాంబశివరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

కామేపల్లి కి చెందిన ముక్తి సాంబశివరావు అనారోగ్యంతో ఇటీ వల మృతి చెందాడు.మిత్రుడు మృతి చెందడంతో తమ మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో 20002001 కామేపల్లి హైస్కూల్ నందు పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు,ఎన్ఆర్ఐ లు సామినేని సునీల్, తాటిపల్లి నవీన్ కు మార్ సహకారం అందించారు.రూ. 57,500 ఆర్థిక సహాయాన్ని ఆదివారం సాంబశివరావు భార్య జ్యోతి,తండ్రి ముత్తయ్య లకు నగదును అందజేశారు. సహకారం అందించిన వారిలో తెల్లబోయి న రాము, పగడాల పుష్ప, గుగులోతు దేవ్ సింగ్, నల్లమోతు రంగారావు, గంప ల అచ్చి బాబు,కేసగాని ప్రసాద్ తదితరు లు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక



**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ సమక్షంలో వివిధ పార్టీలకు చెంది న పలు కుటుంబాలు మండల కేంద్రమై న కామేపల్లి లో బిఆర్ఎస్ పార్టీలో ఆది వారం చేరారు.అజ్మీరా భద్రు నాయక్,గు నిగంటి వెంకీ (వెంకటేశ్వర్లు),అజ్మీరా దేవిప్రసాద్ లు బిఆర్ఎస్ లో చేరారు. గులాబీ పార్టీ విధానాలకు ఆకర్షితులై వారు చేరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కామేపల్లి సర్పంచ్ అభ్యర్థి అజ్మీర బుల్లి హరి నాయక్,బీఆర్ఎస్ మండ లమాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, అజ్మీర రాజు నాయక్,ముత్తిబోయిన రామ్మూర్తి,మేదర శ్రీనివాస్,జెల్లి రాము లు,కామేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కన్న మాల రాంబాబు,కన్నమాల వెంకటేశ్వర్లు, గండమాల రమేష్,ముప్పల రాము,మం చాల వెంకన్న,అజ్మీర రవి,కురం సుధాక ర్,మహమ్మద్ జావీద్,బియని వినయ్ పాల్గొన్నారు.

## శ్రీ భవాని శంకర్ స్వామి వారికి అభిషేకం

**వైరా టౌన్ డిసెంబర్ 7 (ప్రభాత వార్త)**



వైరా శిరిడి సాయిబాబా మందిరంలో మందిర కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్రనక్షత్రం రోజున ఆదివారం శ్రీ భవాని సూతాత్మక భవాని శంకర్ స్వామివారికి ఆవు పాలతో నైవేద్యం తో నివేదన చేశారు. ఉదయం 6 గంటల నుండి భక్తులు శివునికి ఆవుపాలతో అభిషేకం చేసి ఓం నమశ్శివాయ అనే మంత్రాన్ని జపించారు. ఓం నమశ్శివాయ మంత్ర జపంతో ఆలయ ప్రాంగణం మారు మోగింది.ముఖ్యంగా ఆరుద్ర నక్షత్రంలో పుట్టి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఈరోజు శివునికి భక్తులుఅభిషేకం చేశారు. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున అభిషేకం చేస్తే శివునికి మంచి ఫలితాలు లభిస్తాయని ఆలయ పూజారి ఆశిష్ పాండే ఇతివృత్తాన్ని తెలియజేస్తూ ఆదివారం చాలా శక్తివంతమైన రోజు అని ఆరుద్ర నక్షత్రం చాలా శక్తివంతమైనదని ఇది మహాశివరాత్రి తో సమానమని తెలిపారు. బ్రహ్మ విష్ణు మద్య సంగ్రామం జరిగినప్పుడు శివుడు ఈరోజు అదృష్టం ఈరోజు చాలా శక్తివంతమైన రోజు అని ఆరుద్ర నక్షత్రం చాలా శక్తివంతమైనదని ఇది మహాశివరాత్రి తో సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు శ్రీ శివ సాయి మహిళా భజనబృందం మహిళలు పాల్గొన్నారు.

## రాములమ్మ కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రి య



**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామా నికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సామ నర్సి రెడ్డి,రాఘవరెడ్డి ల మాతృ మూర్తి సామ రాములమ్మ చిత్రపటానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లప్పుడు అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ నాయకులు సామ మోహన్ రెడ్డి,గ్రామ నాయకులు సామ రామ్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి నాగమణి తదితరులు పాల్గొన్నారు .

# ఉప్పలమడకలో గరిడేపల్లి వారసత్వాన్ని కొనసాగించాలి

**వైరా రూరల్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త,)**

వైరా మండలం ఉప్పలమడక గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు వారసత్వాన్ని కొనసాగించాలని, గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉప్పలమడక గ్రామంలో పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్, జనసేన బలపరిచిన సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంక్షిస్తూ సిపిఐ(ఎం), బిఆర్ఎస్, జనసేన పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. పేద ప్రజల కోసం అమరజీవి గరిడెపల్లి వెంకటేశ్వర్లు తన జీవితాన్ని త్యాగం చేశారని, సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం గరిడేపల్లి వెంకటేశ్వర్లు జీవితకాలం పోరాడారని గుర్తు చేశారు. గరిడెపల్లి చేసిన



త్యాగాలు మరువలేనివని, గత 50 సంవత్స రాలుగా సిపిఐ(ఎం) పరిపాలనలో ఉప్పలమడక గ్రామం ఎంతో అభివృద్ధి సాధించిందని, ఉప్పలమడక అభివృద్ధికి సిపిఐ(ఎం) నేత అమరజీవి గరిడేపల్లి వెంకటేశ్వర్లు చెరగని ముద్ర వేశారని అన్నారు. గరిడేపల్లి ఆశయాల సాధనకు బిఆర్ఎస్, జనసేన బలపరిచిన సిపిఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి ముత్తమాల సంపూర్ణ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అదేవిధంగా వార్డు మెంబర్లు ముత్తమాల సరిత, ముత్తమాల మేరీ, పత్తిపాటి శాంతకుమారి, ముత్తమాల దేవానందం, ముత్తమాల పుష్పరాజ్, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల వెంకటరత్నం, కంచె ఏసుమణి, తెల్లూరి వెంకటి, తాళ్లూరి కుమారిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరరావు, బాణాల వెంకట్రావమ్మ, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, ముత్తమాల విజయరావు, ముత్తమాల సంపూర్ణ, గరిడేపల్లి సుబ్బారావు, రుద్రాక్షల వెంకటాచారి ఎదుల్ల పుల్లయ్య, గరిడేపల్లి పుల్లారావు, కళావతి, కృష్ణకుమారి, గరిడేపల్లి అనిల్, బిఆర్ఎస్ నాయకులు పారుపల్లి నాగేశ్వరరావు, మేడా రాంబాబు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు, సిపిఎం, బిఆర్ఎస్, జనసేన నాయకులు, వందల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఫేస్ రిక గ్రేషన్ సిస్టమ్ హాజరు విధానాన్నికి స్వాగతం

**ఏన్కూరు,డిసెంబర్ 07, ప్రభాత వార్త :**

పాఠశాల విద్యాశాఖలోని..సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రవేశ పెట్టబోతున్న పేస్ రి క గ్రేషన్ సిస్టం(ఎఫ్.ఆర్.ఎస్) హాజరు విధానాన్ని స్వాగతిస్తున్నామని సమగ్ర శిక్ష యం.ఆర్.సీ మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతనబోయిన రుద్రగిరి అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని యం.ఆర్.సీ భవనంలో రుద్రగిరి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హా మీలు.. జీతాల పెంపు విషయంలో పేస్కెల్..ఉద్యోగ భద్రత అమలు చేస్తూ ఫే స్ రికగ్నైజ్ సిస్టం ఎఫ్ ఆర్ ఎస్ హాజరు విధానం అమలు చేయాలని రుద్రగిరి డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల విధుల పట్ల నియ మ..నిబంధనలను ఏవిధంగా అయితే నిర్ణయం తీసుకొని అమలు చేస్తుందో అదే విధంగా సమస్యల పరిష్కారంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీ సుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు.సమస్యలు పరిష్కా రం చేయాలని



అడిగితే నేమో ఇది సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలోకి వస్తుంద ని..ఈ సమగ్ర శిక్షా సొసైటీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాదు అని చెప్పి చేతు లు దులుపుకుంటారని ఇది చాలా విచిత్రం..విడ్డూరంగా ఉన్నదని ఆయన అ న్నారు.కానీ మేము రాష్ట్ర విద్యాశాఖలో భాగమై..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అభివృద్ధికై సేవలు అందిస్తున్నాం అని ఆయన అన్నారు.వాస్తవా నికి సమగ్ర శిక్షా ఉద్యోగులకు నెలసరి వేతనం ఒక్కొక్కరికి 3,250 రూపాయ లు నుండి19,000 వేలు రూపాయలు మాత్రమే పొందుతున్నారని ఆయన అన్నారు.ఇట్టి ఉద్యోగాలకు వీరు డిగ్రీ..బిఈడి..టెట్..కంప్యూటర్స్..వంటి అ ర్హతతో పని చేస్తున్నారని ఆయన అన్నారు.అట్టి వేతనాలలోనే రవాణా ఖ ర్చులు బైక్ పెట్రోల్..స్మార్ట్ ఫోన్..విత్ ఇంటర్ నెట్ మెయింటైన్స్ తో పని చే యాలసి వస్తుందని ఆయన అన్నారు.శ్రమ దోపిడీ చేసే హక్కు ప్రభుత్వాలకు లేదని..ఇది శ్రమ దోపిడీకి నిలువెత్తు నిదర్శనం కాబట్టి చిత్తశుద్ధితో ప్రభుత్వం పునః ఆలోచన చేసి పెరిగిన..నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా..సమాన పనికి సమాన వేతనంలో భాగంగా..సమ గ్ర శిక్షా ఉద్యోగులకు పేస్కెల్..ఉద్యోగ భద్రత అమలు చేస్తూ..ఫేస్ రిక గ్రేషన్ సిస్టం హాజరు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# వైకుంఠ ఏకాదశిని అత్యంత వైభవంగా నిర్వహించాలి

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 07,ప్రభాతవార్త:**

ఈ నెల 30వ తారీఖున వస్తునటువంటి వైకుంఠ ఏకాదశి మహోత్సవం పురస్కరించుకొని ఏర్పాట్ల నిమిత్తము దేవస్థాన ఈ ఓ వెంకట్రావు, ప్రధాన అర్చకులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, దేవస్థాన అధికారులు,భద్రతా సిబ్బందిచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లు అత్యంత వైభవంగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేసారు. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఉదయం మొదలుకొని మధ్యాహ్నము 12 వరకు మాత్రమే ఉండెడిది. సామాన్య భక్తులందరికీ ఉత్తర ద్వార దర్శన భాగ్యం కలిగేలా ఈ సంవత్సరం ప్రత్యేకముగా ఉదయం నుండి రాత్రి వరకు భక్తులందరికీ కూడా ఉత్తర ద్వారము గుండా శ్రీ స్వామివారిని దర్శించుకొనుటకు అవకాశం కల్పించి తగు ఏర్పాట్లు గావించవలసినదిగా సంబంధిత అధికారులకు కార్యనిర్వహణ అధికారి ఆదేశములు జారీ చేసియున్నారు. ప్రస్తుత అర్చక సిబ్బందితోపాటు అదనముగా వైకుంఠ ఏకాదశి రోజు పారాయణ దారులు, అధ్యాపక స్వాముల చే విశేష సేవారాధన అలంకార స్వాములచే శోభాయమా నముగా శ్రీ స్వామి సేవ అలంకరణ గావించుటకు నిర్ణయింపబడినది. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ స్వామివారి ఆలయము మరియు ఉత్తర ద్వారము పూల అలంకరణతో, మామిడి తోరణములతో అత్యంత సుందరముగా అలంకరించుటకు నిర్ణయించబడినది. ఉత్తర ద్వార దర్శనము చేసుకొను భక్తులకు, దాతలకు, ప్రముఖులకు ప్రత్యేకముగా ఉత్తర ద్వారం ముందు మాడవీధుల యందు సెక్టార్స్ ఏర్పాటు చేయుటకు ఇంజనీర్ అధికారులను కార్యనిర్వహణ అధికారి గారు ఆదేశించి ఉన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ముందు రోజులలో ఆలయమంతా ఆలయ శుద్ధి కార్యక్రమము నిర్వహించాలని సంభంధిత అధికారులకు చెప్పారు. ఆలయ గోపురములను దేదీప్యమానముగా వెలుగొందే విధంగా విద్యుత్ ఏర్పాట్లు గావించవలసినదిగా ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. భక్తుల రద్దీ అధిక సంఖ్యలో ఉండే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీ కి అనుగుణంగా ట్రాఫిక్ రెగ్యులేట్, భద్రతాపరమైన ఏర్పాట్లు గావించుటకు సిఎస్ఓ ఎస్ పి ఫ్ వారిని తగు ఏర్పాట్లు గావించవలసినదిగా ఆదేశించారు. శ్రీ స్వామివారి దర్శనానంతరం భక్తులందరికీ విశేషముగా పొంగలి ప్రసాదం అందజేయుటకు నిర్ణయించి ఉన్నారు. భక్తుల రద్దీ కనుగుణముగా త్వరగా దర్శనములు కల్పించుటకు క్యూలైన్స్ నిర్వహణ గాను సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించుటకు తెలియజేసి ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ఏకాదశి రోజున సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ గావించుటకు నిర్ణయింపబడినది.

## ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీ సర్పంచ్ లు ప్రమాణాస్వీకారం

### అజయ్ తండాలో కోరం లేక వాయిదా పడ్డ ఉప సర్పంచ్ ఎన్నిక

నేలకొండపల్లి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు ఆదివారం ఆయా గ్రామపంచాయతీలలో ప్రమాణాస్వీకారం చేశారు.







మండలం లోని ఆచార్లగూడెం పంచాయతీలో ఆదివారం ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. తొలుత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.నాగేశ్వరరావు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. పంచాయతీ వార్డు సభ్యుడు ఆనం బస్విరెడ్డి నామినేషన్ వేశారు. 4 వ వార్డు సభ్యుడు పులిమి వీరారెడ్డి ప్రతిపాధించారు. 7 వ వార్డు సభ్యుడు గోళ్ల అనంత్ బలపరిచారు. దీంతో ఉప సర్పంచ్ గా ఆనం బస్విరెడ్డి ఎన్నికయ్యారు. సర్పంచ్ ఉప్పలమ్మతో పాటు, సభ్యులు కూడ ప్రమాణాస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అమరబోయిన బిక్షం. మార్తి గురవయ్య, సైదులు, రామయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఆజయ్ తండా ఉప సర్పంచ్ ఎన్నికకు కోరం లేక వాయిదా పడింది. గ్రామ సర్పంచ్ గా తేజావత్ శివాజీ ప్రమాణాస్వీకారం చేశారు. కట్టుకాచారం గ్రామంలో ఉప సర్పంచ్ నెల్లూరి మోహాన్ రావును ఎన్నుకున్నారు. సర్పంచ్ గా బాణావత్ సైదులు ప్రమాణాస్వీకారం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే వారిని గెలిపించండి

### సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు పిలుపు

నేలకొండపల్లి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే వారిని సర్పంచ్ గా గెలిపించాలని సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు పిలుపు నిచ్చారు. మూటాపురంలో కూటమి అభ్యర్థి ఏలూరి రామారావు విజయాన్ని కాంక్షి స్తూ ఆదివారం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రజల కోసం పాటుపడే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాభివృద్ధి కావాలంటే మాయమాటలు నమ్మవద్దని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల బలోపేతం కావాలంటే కూటమి నాయకులకు అధికారం కావాలని ఆయన చెప్పారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చావా కిరణ్. నున్నా రవికుమార్, బండి రమేష్, రావెళ్ల కృష్ణారావు, బెల్లం పుల్లయ్య, బెల్లం వాసు, తాల్లూరి నాగేశ్వరరావు, భాగం మురళీ, ఇంటూరి ఆశోక్, రంగారావు, గుగులోత్ వీరు, చావా రామయ్య, ఏలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్టూలు గుర్తుకు ఓటెద్దాం..విద్యావంతున్ని గెలిపిద్దాం

బయ్యారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నత చదువులు చదివి వార్డు పోరులో నేనుసైతం అంటూ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన 4వ వార్డు బరిలో రచ్చ చంద్రమౌళి నిలిచారు. కేవలం పదవుల కోసమే పోటీ చేయడం లేదని, గ్రామ, వార్డు సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండాగా గ్రామపంచాయతి నుండి వార్డులకు వచ్చే నిధులలో ప్రతి రూపాయని నిజాయితీగా పక్కాగా ప్రజల అవసరాలకు ఇస్తున్నానన్నారు.




## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించండి

### ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుంది

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### గోరి కొత్తపల్లి, రేగొండ మండలాలలో విస్తృత ప్రచారం

రేగొండ డిసెంబర్ 07 ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి, రేగొండ మండలాల్లోని జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, రేగొండ, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్, నిజం పల్లి, గోరికొత్తపల్లి, తిరుమలగిరి, రంగయ్యపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు



కొరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గడ్డం విజయ సుధాకర్ ను కార్యకర్తలు గెలుపు కొరకు పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, కోలేపాక సాంబయ్య, గండి తిరుపతి, మేకల రవికుమార్, పట్టేమ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త





భూపాలపల్లి పట్టణం గాంధీనగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ ఒలంపియాడ్ లెవెల్ 1 ఫలితాలలో 194 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై లెవెల్ 2 పరీక్షకు ఉత్తీర్ణత సాధించారని పాఠశాలల ఏజీఎం పద్మాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దొమ్మటి ప్రసాద్ మాట్లాడుతూ ఆప్టిట్యూడ్ విభాగంలో 11 మంది విద్యార్థులు ఇంగ్లీష్ విభాగంలో 37 మంది విద్యార్థులు, జనరల్ నాలెడ్జి మరియు సోషల్ విభాగంలో 53 మంది విద్యార్థులు, మ్యాథ్స్ విభాగంలో 71 మంది విద్యార్థులు, సైన్స్ విభాగంలో 22 మంది విద్యార్థులు కలిపి మొత్తంగా 194 మంది విద్యార్థులు లెవెల్ 1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి లెవెల్ 2 పరీక్షకి అర్హత సాధించారని తెలిపారు. ఒలింపియాడ్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వర రావు, ప్రైమరీ కోఆర్డినేటర్ అలేఖ్య ,డీన్ స్వామి , ఒలింపియాడ్ ఇంచార్జ్ భాస్కర్, ప్రైమరీ ఇంచార్జ్ భవాని, ప్రైమరీ ఒలింపియాడ్ ఇన్చార్జి సుచిత్ర, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హన్మకొండ జిల్లా తుది జాబితా

హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 7.

హనుమకొండ జిల్లాలో మొదటి, రెండో విడత మండలాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు సంబంధించి అభ్యర్థిత్వాలు స్వీకరించినవి, తిరస్కరించినవి, ఉపసంహరించుకున్నవి, ఏకగ్రీవమైనవి, తుది పోటీ లో ఉన్న వివరాలివి. హనుమకొండ జిల్లాలో మొదటి విడత మండలాలు ( భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్)

సర్పంచులు వార్డు స్థానాలు స్వీకరించిన నామినేషన్లు 496 1747తిరస్కరించిన నామినేషన్లు 4 13డుప్లికేట్ నామినేషన్లు 96 35చెల్లుబాటు అయ్యే నామినేషన్లు 396 1699ఉపసంహరించుకున్న నామినేషన్లు 127 207ఏకగ్రీవంగా ఎన్నికైనవి 5 153తుది పోటీలో ఉన్న అభ్యర్థులు 264 1339 4 గ్రామ పంచాయతీలలో మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికైన్నవి. గ్రామ పంచాయతీ వీర్లగడ్డ తండా (మ) భీమదేవరపల్లి. గ్రామ పంచాయతీ గుంటూరుపల్లి (మ) ఎల్కతుర్తి. గ్రామ పంచాయతీ శాంతి నగర్ (మ) ఎల్కతుర్తి. గ్రామ పంచాయతీ కొత్తపల్లి (మ) కమలాపూర్భీమదేవరపల్లి మండలం లోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో కేవలం సర్పంచ్ పదవి మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికైంది. రెండో విడత మండలాల్లో ( ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల)సర్పంచులు, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లు, తిరస్కరించబడినవి, ఉపసంహరించుకున్నవి, ఏకగ్రీవంగా ఎన్నికైనవి, పోటీ చేసే అభ్యర్థుల వివరాలు. సర్పంచులు వా ర్డు స్థానాలు1. అందిన నామినేషన్లు 524 1 8 3 4 2 . తిరస్కరించబడిన నామినేషన్లు 2 53. డుప్లికేట్ నామినేషన్లు 120 324. చెల్లుబాటు అయ్యే మొత్తం నామినేషన్లు 402 17975. ఉపసంహరించుకున్న నామినేషన్లు 148 2356. ఏకగ్రీవంగా ఎన్నికైనవి 6 1207. తుది పోటీలో ఉన్నవారు 248 1442మొత్తం 5 గ్రామపంచాయతీలలో అన్ని స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి.. గ్రామ పంచాయతీ కేశవనగర్ (మం) ధర్మసాగర్. గ్రామ పంచాయతీ నర్సింగరావుపల్లి (మం) ధర్మసాగర్. గ్రామ పంచాయతీ కొత్తపల్లి (మం) హసన్ పర్తి. గ్రామ పంచాయతీ బండ తండా (మం) వేలేరు. గ్రామ పంచాయతీ చింతల్ తండా (మం)వేలేరు.. గ్రామ పంచాయతీ అర్వపల్లి (మం) హసన్పర్తిలో మాత్రం కేవలం సర్పంచ్ పదవే ఏకగ్రీవమైంది.

# రెండవ విడతలో 23 సర్పంచ్ 306 వార్డు స్థానాలు ఏకగ్రీవం

**160 సర్పంచ్ 1380 వార్డు స్థానాలకు జరగనున్న ఎన్నికలు**

**ఈనెల 14న జరగనున్న పోలింగ్**

**కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం**

**రెండు విడతలు కలిపి మొత్తం 42 కు చేరిన ఏకగ్రీవ సర్పంచ్ స్థానాలు**




**ఖమ్మం, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లాలో జరుగునున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ విడత ఫేస్ 2 లోని మొత్తం 183 గ్రామ పంచాయతీలకు గాను 23 సర్పంచ్ స్థానాలు, 306 వార్డు స్థానాలు ఏకగ్రీవలు అయ్యాయి.

రెండవ విడుతలో కామేపల్లి, ఖమ్మం రూరల్, కుసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండల పరిధిలోనిమొత్తం 183 సర్పంచ్ లకు గాను 23సర్పంచ్ లు ఏకగ్రీవం కాగా మిగిలిన 160 గ్రామపంచాయతీలలో సర్పంచు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి 441 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు.

1686 వార్డులకు గాను , 306 వార్డు ఏకగ్రీవం కాగా మిగిలిన 1380 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటికి 3227 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

**ఏకగ్రీవాలు అయిన పంచాయతీలు ఇవే:**
కామేపల్లి మండలంలో ఆరు గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలంలో రెండు గ్రామాలు, కూసుమంచి మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా, ముదిగొండ మండలంలోని ఒక గ్రామ పంచాయతీ, నెలకొండపల్లి మండలంలోని మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అదే విధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా నిలిచాయి. ఈనెల 14న రెండవ విడత మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో 19 సర్పంచ్ స్థానాల్లో ఏకగ్రీవం కాక, రెండో విడుత జరగనున్న ఎన్నికలలో 23 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఈ రెండు విడుదలలో మొత్తం ఏకగ్రీవాలు 42 కు చేరుకున్నాయి. మొదటి విడత ఎన్నికలు ఈనెల 11న, రెండవ విడుద ఎన్నికలు ఈనెల 14న మూడవ విడత ఎన్నికలు ఈనెల 17న ఖమ్మం జిల్లాలో జరగనున్నాయి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎన్ని వార్డులు ఉన్నాయో అన్ని పోలింగ్ బూతులను ఏర్పాటు చేయనున్నారు. బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఎన్నికల సమయం తక్కువగా ఉండటంతో ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు తేరుకునే లోపే ఎన్నికలు ముగిసే అవకాశాలు ఉన్నాయి. గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అంటేనే గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. గొడవలు కక్షలు హత్యలు ఎలా చెప్పుకుంటూ పోతే రాజకీయ రణరంగం గ్రామాలలో తలపించేవి. ప్రస్తుతం అటువంటివి గ్రామాలలో ఎక్కడ కూడా కనిపించడం లేదు. శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, కుటుంబ అభివృద్ధిని , ఆర్థిక వ్యవహారాలను ఇతర అంశాలను పరిధిలోకి తీసుకొని గొడవలకు వెళితే ప్రయోజనం ఉండగానే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదని భావించి ఓటర్లు ఓటు వేసేందుకు మాత్రమే మొగ్గు చూపేందుకు ప్రయత్నిస్తున్నారు. గెలిచేవారు గెలుస్తూనే ఉంటారు. వాడేవారు ఓడిపోతూనే ఉంటారు. గొడవలు రాజకీయ కక్షలకు దూరి కుటుంబాన్ని చిన్నాభిన్నం కాకుండా ఉండేందుకు ముందస్తుగానే రాజకీయాలకు దూరంగా క్షేత్రస్థాయిలో ఉండేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు.

# పేద చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం నింపిన స్వేచ్ఛ

**సాయి సంస్కార్ ఫౌండేషన్, సుదర్శన ట్రస్ట్ ఉమ్మడి కృషి**

**పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్**




**పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
పేదరికం, అనాథత్వం వంటి కష్టాలు స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ, సాయి సంస్కార్ ఫౌండేషన్, సుదర్శన ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 50 మంది పేద, సెమీఆనాథ పిల్లలకు స్పోర్ట్స్ టీ షర్ట్స్, ట్రాక్ ప్యాంట్లు, షూస్ పంపిణీ చేసిన కార్యక్రమం అందించడం జరిగింది. పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ పాల్గొని వీటిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ మహత్తర కార్యక్రమం కేవలం వస్తువుల పంపిణీ మాత్రమే కాదు, ఆ చిన్నారుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి చేసిన గొప్ప ప్రయత్నం అని, "ప్రతి బిడ్డకు ఉజ్వల భవిష్యత్తు" ప్రతి చిన్నారిలోనూ అపారమైన శక్తి, ప్రతిభ దాగి ఉందని అన్నారు. వారికి సరైన ప్రోత్సాహం, అవకాశం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు ఈ సందర్భంగా తెలియపరిచారు. తరువాత స్వేచ్ఛ సంస్థ కార్యదర్శి చల్లా కోటయ్య గారు మాట్లాడుతూ మా సంస్థల ద్వారా అందించిన ఈ స్పోర్ట్స్ మెటీరియల్ కేవలం ఒక కానుక మాత్రమే కాదు, ఇది వారి కలల వైపు వేసే మొదటి అడుగు. క్రీడలు వారిని ధైర్యంగా, ఆరోగ్యంగా, మరియు విజేతలుగా మారుస్తాయి. పేదరికం వారి ఆశలను ఆపకూడదు. ఈ పిల్లలు రేపటి భారతదేశానికి ఆశాకిరణాలు. వారి భవిష్యత్తుకు మేము చేయూతనిస్తాం అని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పొరాడాలి

**ప్రతి పక్షాలు చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొనండి**

**మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పిలుపు**

**చర్ల,డిసెంబర్ 7,(ప్రభావితవార్త)**
వికసిత్ భారత్ పేరుతో కార్పొరేట్ నిర్మాణాన్ని చేపట్టిన ఆర్.ఎస్.ఎస్ బీ.జే.పీ ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పోరాడాలనిప్రతిపక్షాలు నిర్వహించ తలపెట్టిన అఖిల భారత నిరసన కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని పోరాడాలని మావోయిస్టు తెలంగాణా రాష్ట్ర అధికార ప్రతినిధి పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.మోదీ అమిత్ షాల నాయకత్వాన నవంబర్ 28,29,30 తేదీలలో రాయపూర్ లో డీజీపీల, పారామిలటరీ దళాల అధిపతి ఇంటెలజెన్సీ విభాగాల సమావేశం ఇటీవల నిర్వహించారు.ఈ సమావేశంలో వికసిత్ భారత్ (కార్పొరేట్) నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అదేశాలు జారీచేసారని రాబోయే కాలంలో ప్రజలు పౌరసమాజం రాజకీయ పార్టీలు, సంఘాల నుండి చెలరేగే ఆందోళనలను కఠినంగా అణచివేయాలని నిర్ణయాలు తీసుకున్నారు. గత 11 సంవత్సరాలుగా ఈ మనువాదులు అమృత్ కాల్, ఆత్మనిర్భర్ భారత్, నయా భారత్, శేష్ఠ భారత్, ఏక్ భారత్, వికసిత్ భారత్ అంటూ ఎల్.పీ.జీ పాలసీలకు ఆకర్షణీయమైన పేర్లు పెట్టి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు కార్పొరేట్ సంస్థల సంపద పెరుగుతూ ఉండగా ప్రభుత్వ అప్పులు పెరుగుతున్నాయి.పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని జపిస్తూ రాష్ట్రీయ స్వయం సేవక్ ఎజెండా లోని అంశాలను పాలసీలుగా, చట్టాలుగా తెచ్చి అమలు జరుపుతున్నారని విమర్శించారు. అన్ని వర్గాల మీద, అన్ని పార్టీల మీద, ప్రగతిశీల శక్తుల, ప్రజాస్వామిక వాదుల, బహుజనుల, దళితుల, ఆదివాసుల మీద దాడి తీవ్రంగా కొనసాగుతోంది. ఇటీవలి బిహార్ ఎన్నికలే ఉదాహరణ అన్నారు. ఎన్నికలలో తాము ఏ విధంగానైనా గెలువగలమని, ప్రతిపక్షాలకు ప్రజల మద్దతు ఎంత ఉన్నప్పటికి ఓడించగలమని నిరూపించారు. భారత దేశంలో ఎలక్షన్ కమీషన్, కోర్టులు సిబిఐ ఎన్ఐఏ సెబి వంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ గుప్పిట్లోకి వెళ్లాయని అన్నారు.ఈ పరిస్థితుల్లో పార్లమెంటరీ పార్టీలు ప్రజల్లోకి పోయి వీధి పోరాటాలు చేయవల్సిన పరిస్థితి వచ్చింది.బిహార్ ఎన్నికల అనంతరం శ్రమ శక్తి నీతి2025 పేరుతో నాలుగు కార్మిక కోడ్లను అమల్లోకి తెచ్చారు. చౌకగా శ్రమను దోచుకోవడం, పని గంటలు పెంచడం, చట్టబద్ధ హక్కులను రద్దు చేయడం, సంఘ నిర్మాణం మరియు సమ్మె హక్కుకు ఆటంకాలు కల్పించడం, కార్మికుల తొలగింపును యాజమాన్యపు ఇష్టానికే వదిలి వేయటం వంటి మార్పులు చేశారు. ఇది రాజ్యాంగంలోని 14,16,23 ఆర్టికల్స్ ను ఉల్లంఘిస్తుంది. ఈ విధంగా సుమారు 50 కోట్లుగా ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం మీద దాడిని తీవ్రతరం చేశారు. కేంద్ర కార్మికోద్యమాన్ని బలహీనపరిచారని విమర్శలు గుప్పించారు.ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటరీ సమావేశాల్లో అణుశక్తి వినియోగం, నియంత్రణకు సంబంధించిన అణుశక్తి బిల్2025 ([illegible]) ద్వారా అణుశక్తి ఉత్పాదనను, పంపకాన్నీ ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పబోతున్నారు. ఆదివాసీ, దళిత, వెనకబడిన వర్గాల, అగ్రకులాలలోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందకుండ చేసేందుకు గీబిది, తి।దిగిని, విదినిళిగి లను రద్దు చేసి విద్యా కమీషన్ ను (హిందూస్థాన్ ఎజ్యుకేషన్ కమీషన్) ఏర్పాటు చేయబోతున్నారు. ఎలక్ట్రిసిటీ బిల్లును ప్రవేశ పెట్టి విద్యుత్ ను పూర్తిగా ప్రైవేటుపరం చేయబోతున్నారు. బ్యాంకులను విలీనం చేసి వాటిని కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేయబోతున్నారు.బిజేపి ఆర్ ఎస్ ఎస్ పాలనలో ఉన్న రాష్ట్రాలలో దళితులపై దాడులు పెరిగాయని అన్నారు.కావున కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ కార్పోరేట్ తొత్తులకు అనుకూల నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టబోయే నిరసన కార్యక్రమాలలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు లాయర్లు జర్నలిస్టులు విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని జగన్ పేరిట వెలువడిన లేఖలో పేర్కొనిఉంది.

## మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక



**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ సమక్షంలో వివిధ పార్టీలకు చెంది న పలు కుటుంబాలు మండల కేంద్రమై న కామేపల్లి లో బిఆర్ఎస్ పార్టీలో ఆది వారం చేరారు.అజ్మీరా భద్రు నాయక్,గు నిగంటి వెంకీ (వెంకటేశ్వర్లు),అజ్మీరా దేవిప్రసాద్ లు బిఆర్ఎస్ లో చేరారు. గులాబీ పార్టీ విధానాలకు ఆకర్షితులై వారు చేరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కామేపల్లి సర్పంచ్ అభ్యర్థి అజ్మీర బుల్లి హరి నాయక్,బీఆర్ఎస్ మండ లమాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, అజ్మీర రాజు నాయక్,ముత్తిబోయిన రామ్మూర్తి,మేదర శ్రీనివాస్,జెల్లి రాము లు,కామేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కన్న మాల రాంబాబు,కన్నమాల వెంకటేశ్వర్లు, గండమాల రమేష్,ముప్పల రాము,మం చాల వెంకన్న,అజ్మీర రవి,కురం సుధాక ర్,మహమ్మద్ జావీద్,బియని వినయ్ పాల్గొన్నారు.

## శ్రీ భవాని శంకర్ స్వామి వారికి అభిషేకం

**వైరా టౌన్ డిసెంబర్ 7 (ప్రభాత వార్త)**



వైరా శిరిడి సాయిబాబా మందిరంలో మందిర కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్రనక్షత్రం రోజున ఆదివారం శ్రీ భవాని సూతాత్మక భవాని శంకర్ స్వామివారికి ఆవు పాలతో నైవేద్యం తో నివేదన చేశారు. ఉదయం 6 గంటల నుండి భక్తులు శివునికి ఆవుపాలతో అభిషేకం చేసి ఓం నమశ్శివాయ అనే మంత్రాన్ని జపించారు. ఓం నమశ్శివాయ మంత్ర జపంతో ఆలయ ప్రాంగణం మారు మోగింది.ముఖ్యంగా ఆరుద్ర నక్షత్రంలో పుట్టి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఈరోజు శివునికి భక్తులుఅభిషేకం చేశారు. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున అభిషేకం చేస్తే శివునికి మంచి ఫలితాలు లభిస్తాయని ఆలయ పూజారి ఆశిష్ పాండే ఇతివృత్తాన్ని తెలియజేస్తూ ఆదివారం చాలా శక్తివంతమైన రోజు అని ఆరుద్ర నక్షత్రం చాలా శక్తివంతమైనదని ఇది మహాశివరాత్రి తో సమానమని తెలిపారు. బ్రహ్మ విష్ణు మద్య సంగ్రామం జరిగినప్పుడు శివుడు ఈరోజు అదృష్టం ఈరోజు చాలా శక్తివంతమైన రోజు అని ఆరుద్ర నక్షత్రం చాలా శక్తివంతమైనదని ఇది మహాశివరాత్రి తో సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు శ్రీ శివ సాయి మహిళా భజనబృందం మహిళలు పాల్గొన్నారు.

## రాములమ్మ కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రి య



**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామా నికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సామ నర్సిరెడ్డి,రాఘవరెడ్డి ల మాతృ మూర్తి సామ రాములమ్మ చిత్రపటానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లప్పుడు అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ నాయకులు సామ మోహన్ రెడ్డి,గ్రామ నాయకులు సామ రామ్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి నాగమణి తదితరులు పాల్గొన్నారు .

# ఉప్పలమడకలో గరిడేపల్లి వారసత్వాన్ని కొనసాగించాలి

**వైరా రూరల్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త,)**

వైరా మండలం ఉప్పలమడక గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు వారసత్వాన్ని కొనసాగించాలని, గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉప్పలమడక గ్రామంలో పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్, జనసేన బలపరిచిన సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంక్షిస్తూ సిపిఐ(ఎం), బిఆర్ఎస్, జనసేన పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. పేద ప్రజల కోసం అమరజీవి గరిడెపల్లి వెంకటేశ్వర్లు తన జీవితాన్ని త్యాగం చేశారని, సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం గరిడేపల్లి వెంకటేశ్వర్లు జీవితకాలం పోరాడారని గుర్తు చేశారు. గరిడెపల్లి చేసిన



త్యాగాలు మరువలేనివని, గత 50 సంవత్సరాలుగా సిపిఐ(ఎం) పరిపాలనలో ఉప్పలమడక గ్రామం ఎంతో అభివృద్ధి సాధించిందని, ఉప్పలమడక అభివృద్ధికి సిపిఐ(ఎం) నేత అమరజీవి గరిడేపల్లి వెంకటేశ్వర్లు చెరగని ముద్ర వేశారని అన్నారు. గరిడేపల్లి ఆశయాల సాధనకు బిఆర్ఎస్, జనసేన బలపరిచిన సిపిఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి ముత్తమాల సంపూర్ణ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అదేవిధంగా వార్డు మెంబర్లు ముత్తమాల సరిత, ముత్తమాల మేరీ, పత్తిపాటి శాంతకుమారి, ముత్తమాల దేవానందం, ముత్తమాల పుష్పరాజ్, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల వెంకటరత్నం, కంచె ఏసుమణి, తెల్లూరి వెంకటి, తాళ్లూరి కుమారిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరరావు, బాణాల వెంకట్రావమ్మ, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, ముత్తమాల విజయరావు, ముత్తమాల సంపూర్ణ, గరిడేపల్లి సుబ్బారావు, రుద్రాక్షల వెంకటాచారి ఎదుల్ల పుల్లయ్య, గరిడేపల్లి పుల్లారావు, కళావతి, కృష్ణకుమారి, గరిడేపల్లి అనిల్, బిఆర్ఎస్ నాయకులు పారుపల్లి నాగేశ్వరరావు, మేడా రాంబాబు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు, సిపిఎం, బిఆర్ఎస్, జనసేన నాయకులు, వందల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఫేస్ రిక గ్రేషన్ సిస్టమ్ హాజరు విధానాన్నికి స్వాగతం

**ఏన్కూరు,డిసెంబర్ 07, ప్రభాత వార్త :**

పాఠశాల విద్యాశాఖలోని..సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రవేశ పెట్టబోతున్న ఫేస్ రి క గ్రేషన్ సిస్టం(ఎఫ్.ఆర్.ఎస్) హాజరు విధానాన్ని స్వాగతిస్తున్నామని సమగ్ర శిక్ష యం.ఆర్.సీ మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతనబోయిన రుద్రగిరి అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని యం.ఆర్.సీ భవనంలో రుద్రగిరి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హా మీలు.. జీతాల పెంపు విషయంలో పేస్కెల్..ఉద్యోగ భద్రత అమలు చేస్తూ ఫే స్ రికగ్నైజ్ సిస్టం ఎఫ్ ఆర్ ఎస్ హాజరు విధానం అమలు చేయాలని రుద్రగిరి డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల విధుల పట్ల నియ మ..నిబంధనలను ఏవిధంగా అయితే నిర్ణయం తీసుకొని అమలు చేస్తుందో అదే విధంగా సమస్యల పరిష్కారంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీ సుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు.సమస్యలు పరిష్కా రం చేయాలని



అడిగితే నేమో ఇది సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలోకి వస్తుంద ని..ఈ సమగ్ర శిక్షా సొసైటీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాదు అని చెప్పి చేతు లు దులుపుకుంటారని ఇది చాలా విచిత్రం..విడ్డూరంగా ఉన్నదని ఆయన అ న్నారు.కానీ మేము రాష్ట్ర విద్యాశాఖలో భాగమై..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అభివృద్ధికై సేవలు అందిస్తున్నాం అని ఆయన అన్నారు.వాస్తవా నికి సమగ్ర శిక్షా ఉద్యోగులకు నెలసరి వేతనం ఒక్కొక్కరికి 3,250 రూపాయ లు నుండి19,000 వేలు రూపాయలు మాత్రమే పొందుతున్నారని ఆయన అన్నారు.ఇట్టి ఉద్యోగాలకు వీరు డిగ్రీ..బిఈడి..టెట్..కంప్యూటర్స్..వంటి అ ర్హతతో పని చేస్తున్నారని ఆయన అన్నారు.అట్టి వేతనాలలోనే రవాణా ఖ ర్చులు బైక్ పెట్రోల్..స్మార్ట్ ఫోన్..విత్ ఇంటర్ నెట్ మెయింటైన్స్ తో పని చే యాలసి వస్తుందని ఆయన అన్నారు.శ్రమ దోపిడీ చేసే హక్కు ప్రభుత్వాలకు లేదని..ఇది శ్రమ దోపిడీకి నిలువెత్తు నిదర్శనం కాబట్టి చిత్తశుద్ధితో ప్రభుత్వం పునః ఆలోచన చేసి పెరిగిన..నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా..సమాన పనికి సమాన వేతనంలో భాగంగా..సమ గ్ర శిక్షా ఉద్యోగులకు పేస్కెల్..ఉద్యోగ భద్రత అమలు చేస్తూ..ఫేస్ రిక గ్రేషన్ సిస్టం హాజరు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# వైకుంఠ ఏకాదశిని అత్యంత వైభవంగా నిర్వహించాలి

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 07,ప్రభాతవార్త:**

ఈ నెల 30వ తారీఖున వస్తునటువంటి వైకుంఠ ఏకాదశి మహోత్సవం పురస్కరించుకొని ఏర్పాట్ల నిమిత్తము దేవస్థాన ఈ ఓ వెంకట్రావు, ప్రధాన అర్చకులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, దేవస్థాన అధికారులు,భద్రతా సిబ్బందిచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లు అత్యంత వైభవంగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేసారు. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఉదయం మొదలుకొని మధ్యాహ్నము 12 వరకు మాత్రమే ఉండెడిది. సామాన్య భక్తులందరికీ ఉత్తర ద్వార దర్శన భాగ్యం కలిగేలా ఈ సంవత్సరం ప్రత్యేకముగా ఉదయం నుండి రాత్రి వరకు భక్తులందరికీ కూడా ఉత్తర ద్వారము గుండా శ్రీ స్వామివారిని దర్శించుకొనుటకు అవకాశం కల్పించి తగు ఏర్పాట్లు గావించవలసినదిగా సంబంధిత అధికారులకు కార్యనిర్వహణ అధికారి ఆదేశములు జారీ చేసియున్నారు. ప్రస్తుత అర్చక సిబ్బందితోపాటు అదనముగా వైకుంఠ ఏకాదశి రోజు పారాయణ దారులు, అధ్యాపక స్వాముల చే విశేష సేవారాధన అలంకార స్వాములచే శోభాయమా నముగా శ్రీ స్వామి సేవ అలంకరణ గావించుటకు నిర్ణయింపబడినది. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ స్వామివారి ఆలయము మరియు ఉత్తర ద్వారము పూల అలంకరణతో, మామిడి తోరణములతో అత్యంత సుందరముగా అలంకరించుటకు నిర్ణయించబడినది. ఉత్తర ద్వార దర్శనము చేసుకొను భక్తులకు, దాతలకు, ప్రముఖులకు ప్రత్యేకముగా ఉత్తర ద్వారం ముందు మాడవీధుల యందు సెక్టార్స్ ఏర్పాటు చేయుటకు ఇంజనీర్ అధికారులను కార్యనిర్వహణ అధికారి గారు ఆదేశించి ఉన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ముందు రోజులలో ఆలయమంతా ఆలయ శుద్ధి కార్యక్రమము నిర్వహించాలని సంభంధిత అధికారులకు చెప్పారు. ఆలయ గోపురములను దేదీప్యమానముగా వెలుగొందే విధంగా విద్యుత్ ఏర్పాట్లు గావించవలసినదిగా ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. భక్తుల రద్దీ అధిక సంఖ్యలో ఉండే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీ కి అనుగుణంగా ట్రాఫిక్ రెగ్యులేట్, భద్రతాపరమైన ఏర్పాట్లు గావించుటకు సిఎస్ఓ ఎస్ పి ఫ్ వారిని తగు ఏర్పాట్లు గావించవలసినదిగా ఆదేశించారు. శ్రీ స్వామివారి దర్శనానంతరం భక్తులందరికీ విశేషముగా పొంగలి ప్రసాదం అందజేయుటకు నిర్ణయించి ఉన్నారు. భక్తుల రద్దీ కనుగుణముగా త్వరగా దర్శనములు కల్పించుటకు క్యూలైన్స్ నిర్వహణ గాను సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించుటకు తెలియజేసి ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ఏకాదశి రోజున సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ గావించుటకు నిర్ణయింపబడినది.